వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 02, మే 2025 | 16 పేజీలు




## కార్మికుల ఐక్యతకు నిదర్శనం మే డే

రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వరంగల్ లక్ష్మీపురం మార్కెట్లో మేడే వేడుకల్లో పాల్గొన్న మంత్రి

2వ పేజీలో...



# కాల్పుల విరమణపై.. శాంతి మంత్రం

## సీఎం రేవంత్‌రెడ్డి దగ్గరకు చేరిన పౌర హక్కుల సంఘాల నేతలు

ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి శాంతి చర్చలు జరపాలన్న...మంత్రి సీతక్క...

భద్రత బలగాలకు చిక్కని మావోయిస్టుల జాడ...

వడగాల్పులు, ఎండ వేడిమి కి ఉక్కిరిబిక్కిరి అవుతున్న భద్రత బలగాలు...

ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)
ప్రభాతవార్త

నిషేధిత మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా పచ్చని అడవులలో నేలరాలిన ఎండిన ఆకుల సాక్షిగా సుమారు పాతికవేల మంది బలగాల బూట్ల చప్పులతో కర్రెగుట్టల ప్రాంతం భయం

16వ పేజీలో...



16లో..

## లోప పోషణ పిల్లలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్












16వ పేజీలో...

## రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠినచర్యలు తప్పవు

- ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద అప్రమత్తంగా ఉండాలి
- ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి


-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



# కార్మికుల ఐక్యతకు నిదర్శనం మే డే

రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వరంగల్ లక్ష్మీపురం మార్కెట్లో మేడే వేడుకల్లో పాల్గొన్న మంత్రి



వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త

దేశానికి వెన్నెముక శ్రామిక శక్తియని, వారి అవిశ్రాంత, అంకిత భావానికి ఐక్యత, పోరాటాలకు గుర్తింపుగా కార్మిక దినోత్సవం నిలుస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాశాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని (మే 1) పురస్కరించుకొని వరంగల్ నగర పరిధి లక్ష్మీపురం మార్కెట్ లో ఘనంగా నిర్వహించిన మేడే వేడుకల్లో మంత్రి శ్రీమతి కొండా సురేఖ పాల్గొని కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రపంచ కార్మిక, కర్షక, శ్రామికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, ప్రవీణ్ కుమార్, కార్మిక సంఘాల నాయకులు,మహిళా, హమాలీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో తెలంగాణ ప్రజాప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు.సమాజ శ్రేయస్సు కోసం, తమ కుటుంబం కోసం కార్మికులు సాధించిన విజయాలు సహకారం మరిచిపోలేనిదని అన్నారు. కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుందని తెలిపారు.మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినమని, చికాగోలో ఉన్న కొంత మంది ప్రాణత్యాగం చేసి ప్రపంచంలోని కార్మిక వర్గాలకు కొత్త వెలుగును ప్రసాదించిన రోజని,ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయం లో ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి చివరకు ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనమన్నారు. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి, ఎనిమిది గంటలు రిక్రియేషన్ అన్న పద్ధతిని కార్మికులు పోరాటం ద్వారా సాధించుకున్నారని మంత్రి తెలిపారు.అంతకుముందు మంత్రి. కలెక్టర్ తో కలసి మార్కెట్ కలియతిరిగి ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ కూరగాయల వ్యాపారులను ఆడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా కార్మిక విశ్రాంతి భవనం ఏర్పాటు చేయాలని కార్మికులు మంత్రిని వినతి పత్రాన్ని అందించగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

# అమరుల త్యాగాలు మరువలేనివి



నెక్కొండ, మే 1, ప్రభాతవార్త


పీడిత తాడిత శ్రామిక వర్గాల కోసం కమ్యూనిస్టులు చేసిన త్యాగాలు మరువలేనివని, ఎందరో నాయకులు భౌతికంగా దూరమైన వారిని స్మరిస్తూ వారి కుటుంబాలకు ఇప్పటికీ సమాజంలో అరుదైన గౌరవం లభిస్తున్నదని సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, ఏఐటిఈసీ జిల్లా అధ్యక్షులు కొందిక చెన్నకేశవులు, ఎంసిపిఐ మండల కార్యదర్శి గాజుల వెంకటయ్య బిఆర్ఎస్ మండల నాయకులు మారం రాము, ఈదునూరి వెంకన్న, తెలంగాణ గిరిజన రత్న వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో స్థానిక జిపిఎస్ పాఠశాల ఎదురుగా కమ్యూనిస్టు దివంగత బూరుగుపల్లి లక్ష్మయ్య స్మారకస్తూ ఎదుట అరుణ పతకాన్ని ఎగురవేసి దింగత కమ్యూనిస్టు నేత లక్ష్మయ్యకు ఘన నివాళ్లు అర్పించారు. నెక్కొండ మండలంలోని అన్ని కమ్యూనిస్టు పార్టీలు, అనుబంధ ట్రేడ్ యూనియన్ల నాయకులు లక్ష్మయ్య సేవలను స్మరించేందుకు ఒక వేదిక పైకి రావడం తమకు ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన చాంటి వెంకటయ్య, సిఐటియు మండల అధ్యక్షులుభూక్య నరేష్, ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు, నాయకులు మదార్ కృష్ణ, బస్క శ్రీను, మోహన్, బిర్రు రమేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం వేడుకలు



గార్ల, మే1 ప్రభాతవార్త:

మండలంలోని గ్రామగ్రామాన వాడవాడలలో సిఐటియు, సిపిఎం పార్టిల ఆద్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని(మేడే) ఘనంగా నిర్వహించారు. మేడే దినోత్సవాన్ని పురష్కరించుకొని సిఐటియు, సిపిఎం పార్టిల ఆద్వర్యంలో గురువారం మగవారు ఎర్రచొక్కాలు, ఆడవారు ఎర్రచీరలు ధరించి పట్టణ పురవీధుల్లో ఎర్రజెండాలను చేతినభూని కార్మికుల దినోత్సవం వర్ధిల్లాలని నినాదాలు చేస్తు భారిగా ప్రదర్శనలు నిర్వహిస్తు పలు సెంటర్లలో ఎర్రజెండాలను ఎగురవేస్తు ర్రపంచ కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా పలువురు వ్యక్తలు మాట్లాడుతు కేంద్రంలోని మోడి ప్రభుత్వం అక్రంగా తీసుకవస్తున్న నాలుగు లెబర్కోడులను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రాజ్కుమార్ జాదవ్, మండల నాయకులు కందునూరి ఈశ్వరలింగం, మాచర్ల సుందర్కుమార్, వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి, అలవాల వీరస్వామి, ఇమ్మడి గోవిందు, బండ్ల అప్పిరెడ్డి, చింత ఎల్లయ్య, అలవాల రామకృష్ణ, నాగేంద్ర పవన్కుమార్, కుంట రామకృష్ణ, మోహన్, సుజాత, ఉమావతి, సత్యం, మౌలానా, నరసింహరావు, మల్లయ్య, సుతారి మేస్త్రీలు, వివిధ రంగాల కార్మికులు, కార్యకర్తలు, తదితరులున్నారు.



## కోడూరు శివకుమార్గౌడ్ ఆర్థిక సహాయం

బచ్చన్నపేట, మే 1 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన ఉప్పల లత-లింగారెడ్డిల కూతురు వినీషా( అలేఖ్య) పూర్ణచందర్ వివాహానికి హాజరైన కోడూరు శివకుమార్గౌడ్ వధూవరులను ఆశీర్వదించి పెళ్ళికానుకగా రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలొఓ వారితోపాటు వంచ వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, కందుకూరి కనకరాజు, ఉమ్మెత్తల సంతోష్ రెడ్డి, పిట్టల వెంకటేష్, కర్రె సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



నర్మెట, మే 1 ప్రభాతవార్త :

ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగినకేంద్రంలో జనగణనతో పాటు కులగణన ఆమోదముద్ర వేసుకోవడంతో మండల బిజెపి శ్రేణులు కన్వీనర్ అనిల్కుమార్ ఆధ్వర్యంలో గురువారం మోడీ చిత్రపటానికి నర్మెట చౌరస్తాలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రతిపక్షాలకు మింగుడు పడడంలేదని, వారి పసలేని ఆరోపణలు ప్రజలు గమనిస్తున్నారని, తగిన రీతిలో గుణపాఠం చెప్తారని అన్నారు. తెలంగాణలో రానున్న రోజుల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయమని, ఆదిశగా ప్రతికార్యకర్త సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్ను ప్రజల్లో ఎండగట్టాలని కోరారు. కార్యక్రమంలో మెతుకు సిద్ధులు, రాజబోయిన శ్రీనివాస్, బైక్ని రంజిత్, పోలురాజు, కొర్ర నరేష్, కుర్ర సాయినాథ్, పెల్లి శివ, పాతూరు నారాయణరెడ్డి, వైద్యం సుధాకర్, సురేష్, గంగం గాల్ రెడ్డి, నగేష్, విజయ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నెక్కొండ, మే 1, ప్రభాతవార్త

మండలంలోని నాగారం గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఐకేపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్లకొనుగోలు సెంటర్ని నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వడ్లను ప్రభుత్వ మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని, సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తుందని, రైతులు వడ్డ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నెకొనంకడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పొలిశెట్టి భానుప్రకాష్, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరబోయిన రమేష్, యాదవ్, జమ్ముల సోమయ్య, ఉప్పల లక్ష్మన్, నాంపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వేర్వేరు ప్రహాదాల్లో ఇద్దరు మృతి : ఎస్సై రమేష్‌బాబు

నెల్లికుదురు,మే 1, ప్రభాతవార్త

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్లు స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు.ఎస్సై విలేకరులతో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... 1) సిరోలు మండలం, కాంపెల్లి గ్రామానికి చెందిన పులసాని రజిత భర్త వెంకట్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన కుమారుడు పులిసాని విష్ణు (40) గురువారం నెల్లికుదురు మండలం పార్వతమ్మగూడెం నుండి కాంపెల్లి స్వగ్రామానికి బైక్‌పై వెళ్తున్న క్రమంలో మండలంలోని కాస్యతండా వద్దకు రాగ తనకు ఎదురుగా రాంగు రూట్‌లో అజాగ్రత్తతో ట్రాక్టర్ నడుపుతున్న ధర్మ తండాకు చెందిన బానోతు లక్ష్మన్ తండ్రి మునియ పల్సర్ బండిని గుద్దగా





రక్తగాయాలు కావడంతో 108వాహానంలో మహబాద్ ఏరియా అస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పిర్యాదు ఇచ్చిన క్రమంలో కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

2) ఈద వెంకటేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు తన బాబాయి మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన ఉప్పరబోయిన పరుశరాములు (59),ఏప్రిల్ 25న రాత్రి సమయంలో ఐకేపి సెంటర్‌కు ఎక్స్ఎల్ వాహానంపై వెళ్తుండగా శ్రీరామగిరి గ్రామానికి చెందిన మందుల వెంకన్న తండ్రి ఎల్లయ్య రాంగ్ రూట్‌లో బైక్‌పై అదిక వేగంతో అజాగ్రత్తగా వచ్చి గుద్దగా తలకు గాయాలు కాగ,చికిత్స నిమిత్తం హైద్రాబాద్ నిమ్స్ అస్పత్రికి తరలించి చికిత్స పొందుతున్న క్రమంలో ఏప్రిల్ 30న రాత్రి చనిపోయాడని పిర్యాదు ఇచ్చిన క్రమంలో కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రేయింబవళ్లు జాతి సేవలోనే మెపా

## -వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్

నర్సంపేట, మే 1, ప్రభాతవార్త

రేయింబవళ్లు మెపా జాతి సేవలోనే ఉంటుందని వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు.గురువారం మెపా నర్సంపేట డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి ముదిరాజ్ అధ్యక్షతన వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామంలో పల్లెపల్లెకు మెపా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్,సింగారపు రామకృష్ణ ముదిరాజ్,అమ్మగారి శ్యామ్ ముదిరాజ్‌లు ముఖ్య అతిథులుగా హాజరైనారు.అనంతరం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్



ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ముదిరాజ్ యువతను చైతన్యపరచడమే మెపా లక్ష్యం అని విద్యా ఉద్యోగ సాధికారత కోసం పల్లెపల్లెకు మెపా కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే సోనబోయిన రాజు ఆధ్వర్యంలో ఇటుకాలపల్లి గ్రామానికి రావడం జరిగిందని అనంతరం నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.అనంతరం డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో నర్సంపేటలో ముదిరాజ్ యువతతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి పటిష్టమైన కమిటీ ఏర్పాటు చేస్తామని అన్నారు.ఇటుకాపల్లి గ్రామ మెపా కమిటీ గౌరవ అధ్యక్షుడు సోనబోయిన సదానందం, అధ్యక్షుడు పెండ్యాల భిక్షపతి, ప్రధాన కార్యదర్శి సోనబోయిన వినోద్, కార్యదర్శి సోప్పరి మహేష్, ఉపాధ్యక్షులు సోనబోయిన కృష్ణ, సింగారపు స్వామి, పెండ్యాల రమేష్, పిట్టల కుమార్, ముఖ్య సలహాదారు పిట్టలశీను, మాంకాల శీను, మండల రాజమౌళి, మేడబోయిన కనకయ్య, కోశాధికారి భూసాని శివకుమార్, కార్యవర్గ సభ్యులు పొన్నం రాజ్‌కుమార్, మండల రితీష్, రమణబోయిన రాములు, శీను, శివకుమార్, రాజు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి, ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామకృష్ణ, నీరటి రాజు, అమ్మగారి శ్యామ్, జిల్లా నాయకులు బొజ్జ గణేస్, ఇండ్ల రమేష్, ఎంబడి స్వామి, సోనబోయిన రణధీర్, మండల సదయ్య, పెండ్యాల సమ్మయ్య, గౌరబోయిన యాకయ్య ముదిరాజ్‌లతో పాటు 100 మంది ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

# పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టిన ఉపాధి హామీ సిబ్బంది

## -ఎంపీడీవోకి వినతి పత్రాన్ని అందజేసిన సిబ్బంది

నల్లబెల్లి, మే 1, ప్రభాతవార్త

పెండింగ్ వేతనాలు చెల్లింపుతో పాటు పే స్కేలు అమలు ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నల్లబెల్లి మండల మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి సిబ్బంది పెన్‌డౌన్ కార్యక్రమాన్ని చేపట్టారు. జెఏసీ రాష్ట్ర కమిటి పిలుపుమేరకు గత రెండు రోజులుగా ఎంపిడివో కార్యాలయమంలో హాజరవుతూ వజదులను బహిష్కరించి పెన్‌డౌన్ కార్యక్రమాన్ని చేపట్టి ఎంపిడివో నరసింహమూర్తికి వినతిపత్రాన్ని అందజేసినట్లు సంబంధిత శాఖ ఏపీవో పి.వెంకటనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుండి మూడు నాలుగు నెలలకు ఒకసారి రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు చెల్లించడంతో పాటు ప్రతి నెల క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మూడు నెలల నుండి జీతాలు రాకపోవడంతో తమ ఇంటికి సంబంధించిన కనీస అవసరాలను తీర్చుకోలేక అప్పుల పాలయ్యే పరిస్థితి నెలకొని ఉందని ఆయన వాపోయారు. కనీసం విధి నిర్వాహణ కోసం కార్యాలయానికి రావడానికి సైతం పెట్రోల్ చార్జీలు నేర్పిస్థితిలో జీవనం గడుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. గతంలో ఈ విధంగానే జీతాలు పెండింగ్లో ఉన్న సమయంలో జనగామ జిల్లాకు చెందిన ఉపాధి హామి సిబ్బందిలో ఈసీ ఆత్మహత్య చేసుకున్న తర్వాతనే ప్రభుత్వం వేతనాలు విడుదల చేసిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్ద మనసుతో సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో చర్చించి తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. లేని పక్షంలో ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇవ్వడంతో పాటు నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ రాజు, కంప్యూటర్ ఆపరేటర్ తిరుమల, దేవి, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజు, టిఏలు నాగరాజు, సాయి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వదూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

నెక్కొండ, మే 1, ప్రభాతవార్త

మండలంలోని అలంఖానిపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్కాకుల నర్సయ్య- కమలమ్మ దంపతుల కుమారుడు శశికుమార్- తరణి వివాహ వేడుకకు హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నెకొనంకడ మండల పార్టీ పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య, నియోజకవర్గ నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, రాష్ట్ర మాజీ మార్కుఫెడ్ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి, నెక్కొండ మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, పార్టీ అధ్యక్షులు చీకటి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ గుంటుక నర్సయ్య, మండల సోషన్ మీడియా ఇంచార్జి మాతంగి రాజు, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.






# నల్లబెల్లిలో 95.48 శాతం ఉత్తీర్ణత

నల్లబెల్లి, మే 1, ప్రభాతవార్త

బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో నల్లబెల్లి మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులు 95.48 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు స్థానిక విద్యాశాఖాధికారి పేర్కొన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్ నందిగామ నుండి 19మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 19మంది విద్యార్థులు సైతం ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయం నుండి 34మంది విద్యార్థులకు గాను 34మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ హైస్కూల్ నల్లబెల్లి నుండి 32మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 31మంది ఉత్తీర్ణత సాధించి 97 శాతం, జిల్లా పరిషత్ హైస్కూల్ రుద్రగూడెం 16మంది విద్యార్థులకు గాను 15మంది ఉత్తీర్ణత సాధించారు. నారక్కపేట హైస్కూల్ నుండి 9మంది విద్యార్థులకు గాను 8మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. రుద్రగూడెం ప్రభుత్వ పాఠశాల నుండి 16మంది విద్యార్థులకు గాను 14మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మేడపల్లి ప్రభుత్వ పాఠశాల నుండి 26మంది విద్యార్థులకు గాను 22మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. శనిగరం ప్రభుత్వ పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. కారుణ్యజ్యోతి హైస్కూల్ నుండి 97మంది విద్యార్థులకు 97మంది వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. కాకతీయ బ్రిలియంట్ స్టార్ రుద్రగూడెం 104కు గాను 104 ఉత్తీర్ణత సాధించారు. మూడుచెక్కలపల్లి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో 55మంది విద్యార్థులకు గాను 52మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె పేర్కొన్నారు. మొత్తంగా మండలంలోని 95.48 శాతం పదో తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు.

# మరోసారి ఐక్యతను చాటుకున్న ఉప్పరపల్లి గ్రామస్తులు

చెన్నారావుపేట, మే 1, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి గ్రామస్తులు మరోసారి ఐక్యతను చాటుకున్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇటీవలే గ్రామానికి చెందిన గుండ్లపల్లి అశోక్ అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు బాదిత కుటుంబాన్ని ఆదుకునేందుకు గ్రామస్తులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, వ్యవసాయదారులు స్పందించారు. వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ పులిదేవేందర్‌ముదిరాజ్, మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి చెరుకుపల్లి విజేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో విస్తృతంగా సమాచారాన్ని చేరవేశారు. దీంతో స్పందించిన దాతలు తలాకొంత ఆర్థిక సహాయం అందించారు. అట్టి పోగైన రూ.89వేలు బాధిత కుటుంబానికి గురువారం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇలానే వాట్సాప్ గ్రూప్‌ను నిరంతరం అప్‌డేట్ చేస్తూ ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ మాటూరి కొమురయ్య, ఊడ్గుల సాంబయ్య, ఊడ్గుల శ్రీనివాస్, గుండ్లపల్లి రమేష్, దొమ్మటి కార్తిక్, గుండ్లపల్లి పెద్ద విజేందర్, చిన్న విజేందర్, నాగరాజు, వెంకన్న, వేణు, చిన్నస్వామి, అశోక్, మధు తదితరులు పాల్గొన్నారు.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
REGIONAL OFFICE, 17-11, Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017 (TG) PH: 040 -27731152, 27730635
E-Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Green Gram IPM 2-14, Paddy BPT 5204 & RNR 15048 and Black Gram PU 31, VBN 8 & T-9 Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from website **https://indiaseeds.enivida.com from 02.05.2025, 13.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website **www.indiaseeds.com.** Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is **26.05.2025 till 14.00 hrs.** and the date of opening technical bid is **26.05.2025 at 14.30 hrs.** If opening date happens to be holiday, the tender will be opened on next working day.
If any changes will be placed only on NSC web-site.

Regional Manager
National Seeds Corporation
Secunderabad

No.1(23)/Mktg/NSC-HYD/2025-26/
Date: 01.05.2025

# కాటారం వార్త

# పిల్లలు వేసవి శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవాలి

**కాటారం ఎంపీడీఓ అడ్డురి బాబు**

**చదువు తో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు**

**కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్..**

**గ్రామీణ ప్రాంత విద్యార్థుల క్రీడా ప్రతిభను గుర్తించాలి..**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ చైర్మన్ పంతకాని సమ్మయ్య**

*కాటారం, మే 1, ప్రభాతవా*



కాటారం డివిజన్ కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు, విద్యార్థులకు వేసవి కాలంలో ఉచిత క్రీడా శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ శిక్షణ శిబిరాన్ని కాటారం ఎంపీడీవో అడ్డూరి బాబు , కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ అడ్డురి బావు మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రతిభను గుర్తిచేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నారని, ప్రత్యేకంగా ఒక కోచ్ ( అథ్లెటిక్ ) నియమించడం జరిగింది, వేసవి సెలవుల్లో పిల్లలు మొబైల్స్ లలో గేమ్స్ ఆడటం కాకుండా మైదానం లో క్రీడలు ఆడాలని, విద్యార్థులకు సూచన చేసారు. కాటారం మండల కేంద్రంలోనీ ట్రైబల్(బాలురు) గురుకుల పాఠశాల ఆవరణంలో గల మైదానంలో ప్రతి రోజు ఉదయం సాయంత్రం శిక్షణ ఇస్తారని తెలిపారు. ఇట్టి అవకాశన్ని కాటారం డివిజన్ లోని విద్యార్థులు అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు లక్ష్మణ్(9505186112) సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో పిల్లి వీరస్వామి, మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చీమల సందీప్, జనగామ కరుణాకర్ రావు, ఆత్మకూరి కుమార్ యాదవ్, బండి శ్రీనివాస్, కుమారస్వామి, గోపి, రాజయ్య, అనిల్, అశోక్, కానిస్టేబుల్ లక్ష్మణ్, హరి కుమార్, పిఈటీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ విద్యార్థులను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు

*కాటారం, మే 1, ప్రభాతవార్త*



పదవతరగతిలో అగ్రశ్రేణి ఫలితాలు సాధించిన మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థులను రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం అభినందించారు. 574 మార్కులు సాధించిన సిరిచందన, సాయిచరణ్య 565, అమూల్య 558 లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి శాలువాతో సన్మానించి అభినందించారు. పదో తరగతిలో గ్రామీణ ప్రాంతానికి చెందిన ఆదర్శ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, తదితరులు ఉన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

*భూపాలపల్లి, మే 01, ప్రభాతవార్త*




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 179వ ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా ఏఐటీయూసీ, సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సుమారు 22 సెంటర్లలో139 వ మేడే పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ఏ ఐ టి యు సి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్ అధ్యక్షత వహించగా కేటీకే 1 మాటేటి శ్రీనివాస్, కేటీకే 5 దోర్నాల తిరుపతి, కేటీకే6 ఎం మనోజ్ కుమార్, ఓసి2 ఎండి కరీముల్లా, కేటీకే 8 ఎం విజేందర్, ఏరియా వర్క్ షాప్ కొమరయ్య, ఏరియా హాస్పిటల్ తాళ్ల పోషం, రామప్ప కాలనీ నరేష్, కారలు మార్క్స్ కాలనీ శ్రీకాంత్, సతీష్, కృష్ణ కాలనీ జి సత్యనారాయణ, కృష్ణ కాలనీ టిటు క్వార్టర్స్ నల్ల సత్తయ్య,1000 క్వార్టర్స్ లక్ష్మణరావు, ఎంసీ క్వాటర్స్ ఆసిఫ్ భాష, ఆర్టీసీ బస్టాండ్ విజేందర్, శ్రీనివాస్ పైలట్ కాలనీ కొరిమి సుగుణ, జయశంకర్ బొమ్మ, బిల్డింగ్ వర్కర్స్ చిలకాని రాజయ్య, జంగేడు మొండేయ్య, భగత్ సింగ్ నగర్ ప్రవీణ్, సుభాష్ కాలనీ కొరిమి సుగుణ, ఏఐటీయూసీ ఆఫీస్ మోటపలుకుల రమేష్, సుధాకర్ రెడ్డి, మాతంగి రామచందర్, సతీష్, ప్రవీణ్, టీఎస్ జెన్కో కెటిపిపి కోల శ్యామ్, లారీ అసోసియేషన్ సిహెచ్ వీరస్వామి, ఓసి టు సెగ్గం రాజేష్ లు 139 వ మే డే సందర్భాన్ని పురస్కరించుకొని పతాకావిష్కరణ చేశారు.

## ఐఎన్టియుసి ఆధ్వర్యంలో మేడే వేడుకలు

*భూపాలపల్లి, మే 01, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కే టీ కే 5 ఇంక్లైన్ నందు మే డే సందర్భంగా పిట్ సెక్రటరీ గట్టు రాజు ఆధ్వర్యంలో జెండా ఎగరవేయడం జరిగింది. సెంట్రల్ కమిటీ రాజేష్ ఠాకూర్ , బ్రాంచ్ సెక్రటరీ రవికిరణ్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ అశోక్ , టెంపుల్ కమిటీ చైర్మన్ ఆనందబాబు, హెడ్ ఓవర్ మెన్ అంకం శ్రీనివాస్, ఓవర్ మెన్ ప్రశాంత్ , సీనియర్ మీనింగ్ సర్దార్ రాంచందర్, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ మహేష్, అజీమ్, అనంత రాములు, దుర్గయ్య, ఠాకూర్ శ్రీనివాస్, అజ్మీరాశంకర్, మధుకర్, నాయుడు శ్రీను, జహెద్, మహేష్ రాంకుమార్, లక్ష్మణ్, కళ్యాణ్, కుమార్, నాయకులు పాల్గొనడం జరిగింది.

## గణపురంలో గాలివాన బీభత్సం

**నేలరాలిన మామిడి.. సుమారు 6 లక్షల నష్టం**

*గణపురం మే 1 ప్రభాతవార్త*



గణపురం మండలంలో బుధవారం రాత్రి గాలివాన బీభత్సానికి భారీ నష్టం వాటిల్లింది. గాంధీనగర్ గ్రామానికి చెందిన రత్నం బాబుకు చెందిన 5 ఎకరాల మామిడి తోట కోత సమయానికి గాలివాన రావడంతో మామిడి కాయలు మొత్తం నేల రాలాయి. దీంతో సుమారు రూ.6 లక్షల నష్టం వాటిల్లిందని రైతు బాబు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన పంటకు ప్రభుత్వం పంటను పరిశీలించి నష్ట పరిహారం అందజేయాలని వేడుకున్నారు.

## హ మాలి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*చిట్యాల, మే 1 ప్రభాతవార్త:*



సివిల్ సప్లై హ మాలి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని సివిల్ సప్లై హమాలీ మేస్త్రి సరిగొమ్ముల సురేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మే డే సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్మిక జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాల రాస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం హమాలి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని , ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయాలని ప్రమాదాలకు గురై న కార్మికుడికి రూ 20 లక్షల ఎక్స్రేస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హమాలీ కార్మికులు గుర్రం నరసయ్య, ములుగురి ఐలయ్య, బండారి మధుకర్, కటుకూరి కుమారస్వామి, జన్నె సుమన్, శీల పాక నాగరాజు, దాసర పు సృజన్ కుమార్, బోట్ల సారంగపాణి, పర్లపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మే డే సందర్బంగా జెండా ఎగరావేసిన ఓసీ త్రి కార్మికులు

*గణపురం మే 1 ప్రభాతవార్త*



గణపురం మండలం పరశురాంపల్లి గ్రామ పరిధిలో సింగరేణి ఓసీ త్రి లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఓపెన్ కాస్ట్ లో పనిచేసే ప్రైవేట్ కార్మికులు నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ అధ్యక్షులు మాచర్ల కనకయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు దిడ్డి బాలకృష్ణ పటేల్ బుర్ర శంకర్ గౌడ్ మే డే పురస్కరించుకొని కార్మికులు ఉత్సాహంగా జెండా ఎగరవేశారు. ఓసీ త్రి లో నూతనంగా ఏర్పడిన యూనియన్ కార్యవర్గం కార్మికులు శ్రీమంతుల రవి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## గణపురం లో ఘనంగా మేడే వేడుకలు

*గణపురం మే 1 ప్రభాతవార్త*




గణపురం మండల కేంద్రంలో మేడే వేడుకలను కార్మికులు ఘనంగా నిర్వహించారు. శ్రీ బాలాజీ ఐరన్ అండ్ హార్డ్వేర్ సమీపంలో హమాలీ కార్మికులు మేడిన పురస్కరించుకొని జెండా ఎగరవేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కోలేపాక సారయ్య సామర్ల ఐలయ్య, తిక్క కిరణ్ ,కొయ్యడ రమేష్, కోయిల కార్తీక్, ఆరాముల్ల సుమన్ ,జన్న కిరణ్ ,బోట్ల సుధాకర్, రొంటలా సురేష్, గుండాల భద్రయ్య అరేలి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

*గణపురం మే 1 ప్రభాతవార్త*



మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిహర్షణపెల్లి పుష్ప రాజేశ్వరరావు కుమార్తె శ్రీలత అజయ్ కుమార్ వివాహ వేడుకలకు గురువారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతే కర్ణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహా రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, అమ్మ రాజు తిరుపతి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని అభినందించిన శ్రీ నేతాజీ పాఠశాల

*గణపురం మే 1 ప్రభాతవార్త*



మండలంలోని శ్రీ నేతాజీ పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో ఉద్యమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని పాఠశాల యాజమాన్యం విద్యార్థిని ఘనంగాసన్మానించారు. పదవ తరగతి ఫలితాల్లో కొండంపల్లి గ్రామానికి చెందిన మోతే కరుణాకర్ రెడ్డి కుమార్తె శ్రీజ 544 మార్కులు సాధించగా శ్రీ నేతాజీ పాఠశాల ప్రిన్సిపాల్ ఉడుత సాంబయ్య యాదవ్ విద్యార్థి తల్లిదండ్రులకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రాయింగ్, టైలరింగ్!!

### ఎంబ్రాయిడరీ మరియు మ్యూజిక్ లో శిక్షణ ప్రారంభం

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం మే 1 :*

స్థానిక ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల (ప్రాక్టీసింగ్ హైస్కూల్ ) లష్కర్ బజార్ మరియు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, లష్కర్ బజార్ నందు 42 రోజుల టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్స్ డ్రాయింగ్, టైలరింగ్ !! ఎంబ్రాయిడరీ మరియు మ్యూజిక్ అంశాలలో హనుమకొండ



జిల్లా విద్యాధికారిణి శ్రీమతి డి వాసంతి ప్రారంభించారు. మే1వ తేదీ నుండి 42 రోజులపాటు ఈ అంశాలను పై కేంద్రాలలో జరుగనున్నాయి. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారిణి వాసంతి మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం లో అత్యున్నత శిక్షణ నివ్వబడుతుందని, కోర్సులో చేరిన విద్యార్థులు 100!! హాజరై శిక్షణలో ప్రావిణ్యం పొంది, టెక్నికల్ టీచర్స్ గా అర్హత సాధించేలా కృషి చేయాలని సూచించారు. ప్రారంభ కార్యక్రమంలో కోర్సు ఇన్చార్జ్ ఎ. వెంకటరమణ రెడ్డి మరియు బి సంధ్యారాణి , కోఆర్డినేటర్ బి రమేష్ మరియు ఎండి నయీం పాషా , హనుమకొండ మండల విద్యాధికారి జి.నెహ్రూ , శిక్షణ కేంద్రాల ప్రధానోపాధ్యాయులు వి.జగన్నాథం ( ఎఫ్ ఏ సి హెచ్ ఎం ) మరియు ఎం. ఉమ (గజిటెడ్ హెచ్ఎం) , వివిధ విషయ బోధనా నిపుణులు, టెక్నికల్ బోధకులు, శిక్షణార్థులు పాల్గొన్నారు.

## పింగిలి వెంకట్ రెడ్డికి డిసిసి పదవి ఇవ్వాలి

### వీరభద్ర స్వామికి ముడుపులు కట్టిన మహిళలు

*హసన్ పర్తి, మే 01, ప్రభాతవార్త.*

హనుమకొండ జిల్లాకు సంబంధించినటువంటి కాజీపేట, ధర్మసాగర్,హసన్ పర్తి/,భీమదేవరపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గురువారం కొత్తకొండ శ్రీ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం లో డిసిసి అధ్యక్ష పదవి పింగిల్లి వెంకట్రాం నరసింహారెడ్డి కి ఇవ్వాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించి ముడుపులు కట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూజిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీలో విద్యార్థి నాయకుడి నుంచి నిత్యం పార్టీ కోసం కష్టపడుతూ తనదైన ముద్ర వేసుకున్న అటువంటి వెంకట్ రెడ్డికి డిసిసి పదవి విచ్చి గౌరవించాలని జిల్లా ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు. హనుమకొండ కిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్నటువంటి ..పింగిలి.వెంకట్రాం నరసింహారెడ్డి డిసిసి పదవికి అర్హుడని వారు పేర్కొన్నారు. దాదాపు 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు చేస్తూ జిల్లా ప్రజలను. నాయకులను. కార్యకర్తలను. ఆదుకుంటూ మంచి మనసున్న నేతగా పేరుపొందుతూ. ప్రతి నాయకుడికి అందుబాటులో ఉంటూ. సేవలు అందిస్తున్న ఆయనకు డిసిసి అధ్యక్ష పదవి వచ్చేటట్లుగా వీరభద్ర స్వామి ఆశీర్వదించాలని వారు స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు జోరుకు.పూల, ఉపాధ్యక్షురాలు బత్తుల.స్వాతి,భీమదేవరపల్లి మండల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల. స్వరూప,ధర్మసాగర్ మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు మెట్టె.యామిని, మడికొండ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గండ్రజ్యోతి,ధర్మసాగర్ గ్రామ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొమరమ్మ/ భీమదేవరపల్లి ఎస్సీ సెల్ మహిళా ప్రధాన కార్యదర్శి మంజుల ఉన్నారు.



## ఆదర్శ కమ్యూనిస్టు గంగిల్ల లింగారెడ్డి

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు.

*హసన్ పర్తి, మే,01, ప్రభాతవార్త.*

ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ గంగిల్ల లింగారెడ్డి అని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ లో కామ్రేడ్ గంగిల్ల లింగారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగారెడ్డి విగ్రహాన్ని తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ లింగారెడ్డి జీవితాంతం సీపీఐ లో పనిచేసి అందరిలో స్ఫూర్తిని నింపాడని అన్నారు. నేడు ఎర్రజెండా వైపు ప్రపంచం చూస్తున్నదని అన్నారు. ప్రపంచంలో నేడు నేపాల్, చైనా, క్యూబా,



వియత్నాం దేశాలలో కమ్యూనిస్టు రాజ్యం విలసిల్లుతున్నదని అన్నారు. భవిష్యత్తులో కూడా మన దేశంలో కమ్యూనిస్టులకే భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ నిలిపి వేయాలని, మావోయిస్టులతో చర్చలు జరిపేందుకు ముందుకు రావాలన్నారు. గతంలో సుదీర్ఘ ఆందోళన చేపట్టి రైతాంగం మోడీ మెడలు వంచిందని, దాంతో రైతుల వ్యతిరేక చట్టాలు వెనక్కి తీసుకున్నారని అన్నారు. నేడుకార్మిక వర్గం సంపద సృష్టిస్తుంటే మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్నదని అన్నారు. వారికి 16 లక్షల కోట్ల రూపాయలను రైటాఫ్ లోన్స్ పేరుతో రద్దు చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ ప్రభుత్వం బలహీన పరుస్తున్నారని, వాటిని కాపాడుకోవాలన్నారు. కాశాయీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సీపీఐ జిల్లా నాయకులు నేదునూరి రాజమోళి అద్యక్షత వహించగా సభలో మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, బికేఎంయు జాతీయ నాయకులు మోతె లింగారెడ్డి,సీనియర్ నాయకులు గోలి రాజిరెడ్డి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, ఎన్.అశోక్ స్టాలిన్, మద్దెల ఎల్లేష్, తోట బిక్షపతి, అయిప్సో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. శ్రీహరి, మండల కార్యదర్శి మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, పోషకులు, విగ్రహదాత గంగిల్ల భాస్కర్ రెడ్డి, నాయకులు మునిగాల బిక్షపతి, మాలోతు శంకర్, బొట్టు బిక్షపతి, శాఖ కార్యదర్శి షేక్ బాబు, మర్రి శ్రీనివాస్, కొత్త గట్టు శ్యామ్ సుందర్, గోపు బుచ్చిరెడ్డి,జానకి, నిరూప, రత్నాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రేణికుంట్ల దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం మేడే సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య కామ్రేడ్ గంగిల్ల లింగారెడ్డి విగ్రహం వద్ద సీపీఐ పతాకాన్ని ఎగురవేయగా సీనియర్ నాయకులు గోలి రాజిరెడ్డి సీపీఐ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు.

## అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో మే డే సదస్సు

*మే 1, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

గురువారం అభ్యుదయ రచయితల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆద్వర్యం లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సదస్సు మరియు కవిసమ్మేళనం బాలసముద్రం లోని సీపీఐ కార్యాలయంలో బూర భిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ వలుపదాసు రమ ఎన్.ఐ.టి వరంగల్ మాట్లాడుతూ జేమ్స్ వాట్ కనుగొన్న ఆవిరి యంత్ర ఆవిష్కరణతో పారిశ్రామిక విప్లవం 1760 లో బ్రిటన్ లో ప్రారంభమై క్రమక్రమంగా ప్రపంచ మంతా వ్యాపించిందని, మానవ జాతి చరిత్రలో పారిశ్రామిక విప్లవం అతి ముఖ్యమైన సంఘటనని, అప్పుడే ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థకు పునాదులు పడ్డాయని, అప్పుడే సంఘటిత కార్మిక వర్గం పుట్టుకొచ్చిందని, ఎనిమిది గంటల పనిదినం కోసం 1886 మే 1 అమెరికాలోని చికాగోలో జరిగిన చారిత్రాత్మిక పోరాటం మరువరానిదని అన్నారు . అనేక దేశాల్లో జరిగిన పోరాటాల ఫలితంగానే అనేక హక్కులు కార్మికులు సాదిన్చుకున్నారని ఈ సందర్బంగా అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు నిది మాట్లాడుతూ కార్మికులు సాధించుకున్న అనేక హక్కులు మోడీ ప్రభుత్వం కాలరాస్తోందని ఆవేదన చెందారు.విశిష్ట అతిథిగా హాజరైన అటవీ శాకాదికారి వరంగల్ పురుషోత్తం మాట్లాడుతూ భారత దేశంలో మొట్టమొదటి సారిగా 14 గంటల పనిదినాన్ని 8 గంటల పనిదినంగా తగ్గించిన మహనీయుడు డా. బి. ఆర్ . అంబేద్కర్ అని ఈ సందర్బంగా గుర్తుచేశారు. హనుమకొండ భారత్ బచావో ప్రధాన కార్యదర్శి డా. ఎం. వెంగల్ రెడ్డి మాట్లాడుతూ వేతనాల చెల్లింపు చట్టం 1936 లో, కనీస వేతనాల చట్టం 1948లో సమాన పనికి సమాన వేతన చట్టం 1961 లో, బోనస్ చెల్లింపు చట్టం 1968లో వచ్చాయని కానీ ఇవన్నీ మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020 తో రద్దవుతాయని అన్నారు.అరసం ప్రధాన కార్యదర్శి డా. మార్క శంకర్ నారాయణ మాట్లాడుతూ అనేక కష్టాలతో కొట్టుమిట్టాడుతున్న కార్మిక వర్గం ఎనిమిదిగంటలు మీ కోసం, ఎనిమిదిగంటలు మాకోసం, ఎనిమిది గంటలు విశ్రాంతి కోసం కనీసం మనుషులుగా బతకడం కోసం అంటూ చికాగోలో నిర్వహించిన ప్రదర్శన చరిత్రాత్మకమైందని ఆ ప్రదర్శనలో అనేకమంది ప్రాణాలర్పించారని ఆ చారిత్రాత్మక పోరాటమే మే డే గా ప్రపంచమంతా జరుపుకుంటున్నారని అన్నారు. దినసరి వేతనం 736 రూపాయలు ఉంటే, మోడీ ప్రభుత్వం మారి దారుణంగా 178 రూపాయలుగా నిర్ణయించిందని లాభనష్టాలతో సంబంధం లేకుండా8 !! నుండి 20!! బోనస్ చెల్లింపును లేబర్ కోడ్ 2020 లో దీన్ని తొలిగించారని అన్నారు. ఈ సదస్సులో పాక వెంకటేశ్వర్లు, గుడికందుల ప్రకాశం, జ్యోతి, గజ్జెల స్వరూప, భిక్షపతి,దొమ్మటి ప్రవీణ్ కుమార్ తమ కవితలను చదివారు.







## కార్మికుల హక్కుల కోసం పోరాడుతాను

### సంఘటిత, అసంఘటిత కార్మికులు ఏకం కావాలి

### మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

*మే 1, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

మేడే సందర్భంగా మాజీ చీఫ్ విప్ హనుమకొండ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ లష్కర్ బజార్ వద్ద హమాలీలు, ప్లంబింగ్ వర్కర్స్ యూనియన్ల ఆధ్వర్యంలో గురువారం రోజున నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జెండా ఎగరవేశారు.అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం పోరాడుతాను, కార్మిక శాఖ పరిధిలో 4 వేల ఇన్సూరెన్స్ దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి... అధికారులు స్పందించాలి.పని ప్రదేశాల్లో కార్మికులకు కావాల్సిన వసతులను యాజమాన్యాలు కల్పించాలి, వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి అని అన్నారు.ఈ మే నెల మొత్తం కార్మికుల కోసం కార్మిక మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.కార్మికులకు ఇన్సూరెన్స్ చేయించనున్నాం...ఎందరో కార్మిక సోదరులు పోరాటాలు, ప్రాణ త్యాగాల ఫలితంగా కార్మికులకు కొన్ని హక్కులు సిద్ధించాయి... వాటిని ఆ హక్కులను కాపాడుకుంటూ... ఇంకా న్యాయంగా దక్కాల్సిన హక్కుల కోసం పోరాడుదాం...భవన నిర్మాణ, అనుబంధం రంగాల వారు... బోర్డు పరిధిలో సభ్యత్వం తీసుకొని లబ్ధి పొందే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నాం.కార్మికుల కోసం నిరంతరం పని చేస్తాను...నా కోరికల్లా కార్మికుల పిల్లలు బాగా చదువుకొని ప్రయోజకులు కావాలి... కార్మికుల పిల్లలు కార్మికులు కాకూడదు... కార్మికుల పిల్లల చదువులకు నా సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని అన్నారు.కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చెన్నం మధు, నాయకులు గొర్రె విజయ్ కుమార్, నన్నెబోయిన రవి, మ్యాదరబోయిన రమేష్, రవి, కృష్ణయ్య, నయీమొద్దీన్, ఎన్ఐటీ హరి, చాగంటి రమేష్, ఎంజాల మల్లేశం, నాయిని రవి, కొలిపాక లింగయ్య, గండ్రతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# చితికిన బతుకులు

**మండలంలో గాలివాన బీభత్సం**

**ఇండ్లు కూలిపోయి**

**నిరాశ్రయులైన పేదలు**

**విద్యుత్ పునరుద్ధరణకు**

**శ్రమించిన విద్యుత్ సిబ్బంది**



ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

గాలివాన బీభత్సంతో ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామం అతలాకుతులమైంది. బుధవారం రాత్రి కురిసిన గాలివాన కారణంగా పలువురి నిరుపేదల ఇండ్లు కూలి నిరాశ్రయులయ్యారు. గ్రామానికి చెందిన బుడగ జంగాల కాలనీ నిరుపేద కుటుంబం మోతే భగవాన్ తన భార్య, ఇద్దరు కుమార్తెలు రచన, రన్వితలతో పరదాలతో చిన్న గూడు ఏర్పాటు చేసుకొని గత కొంతకాలంగా జీవనం సాగిస్తున్నారు. అలాగే నిరుపేద అయిన మండ సాయిలు భార్య, తన తల్లి ఇటీవల మరణించగా, చిన్న కొడుకుతో కలిసి తడకలు రేకుల ఇల్లు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం రాత్రి వచ్చిన ఈదురుగాలి వర్షం కారణంగా ఇల్లు పైకప్పు లేచిపోయింది. మోతే భగవాను, మండ సాయిలు ఇండ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. వర్షపు నీటి కారణంగా ఇంట్లోనీ బట్టలు బియ్యం తడిసిపోయాయి. రాత్రంతా వర్షంలో తడుస్తూ ఇంట్లో ఉన్న వస్తువులను కాపాడుకోవడానికి నానా అవస్థలు పడ్డట్లు బాధితులు పేర్కొన్నారు. అలాగే గ్రామంలో మినరల్ వాటర్ సరఫరా చేసే సిర్ర శివకుమార్ ఇంటి ఆవరణలో టాటా ఏసీ వాహనం నిలిపివేయగా, ప్రక్కనే ఉన్న వేపచెట్టు కూలి ధ్వంసమైంది. సుమారు 30 వేల వరకు నష్టం జరిగి ఉంటుందని బాధితుడు పేర్కొన్నారు. గ్రామంలోని వీరన్న హోటల్ పైకప్పు రేకులు గాలికి పూర్తిగా కొట్టుకుపోయాయి. ఎంబటి సదయ్య అనే మత్స్య కార్మికుని ఇంటి చుట్టూ ఏర్పాటు చేసుకున్న పరదాలు గాలికి కొట్టుకుపోయి తీవ్ర నష్టపోయారు. పబ్బ లింగయ్య ఇంటి సమీపంలో విద్యుత్ స్తంభం విరిగిపడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈదురుగాలి వర్షం కారణంగా విద్యుత్ వైర్ల పై చెట్లు విరిగి పడడంతో విద్యుత్ స్తంభాలు రోడ్డుపై నేలకొరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో స్పందించిన విద్యుత్ సిబ్బంది గోధిర సూరి, రాజులతో పాటు మరికొంతమంది రాత్రి 12 గంటల వరకు విద్యుత్ లైన్లను పునరుద్ధరించారు. అయినప్పటికీ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి లక్ష్మీదేవిపేట గ్రామ ప్రజలు అంధకారంలో

## ములుగు వార్త

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**రెండు పాఠశాలల్లో వందశాతం విద్యార్థుల ఉత్తీర్ణత**

**మండల స్థాయిలో రెండవ స్థానంలో నిలిచిన కావ్య**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):





పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని లక్ష్మీదేవిపేట, నల్లగుంట పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ మేరకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. లక్ష్మీదేవిపేట పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా ఆ ఆరుగురు ఉత్తీర్ణత సాధించారని, అలాగే నల్లగుంట పాఠశాలలో ఏడుగురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించారని అన్నారు. కాగా లక్ష్మీదేవిపేట పాఠశాలలో మూడు హర్షిత అనే విద్యార్థినీ 501 మార్కులతో పాఠశాల టాపర్ గా నిలిచారని, నల్లగుంట పాఠశాలలో పెరుక కావ్య అనే విద్యార్థినీ 509 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచారని వారు అన్నారు. అనంతరం మంచి మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. అలాగే విద్యార్థులకు ఉత్తమ బోధనను అందించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

## మేడే స్ఫూర్తి తో సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలి : జంపాల రవీందర్

ములుగు, మే 1, ప్రభాతవార్త :




ఏఐటియుసి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్యశాల, వ్యవసాయ మార్కెట్ యార్డు, మజీద్ సెంటర్ ల తో పాటుగా ములుగు మండలం లోని ప్రతీ గ్రామంలో మేడే జెండాలను ఆవిష్కరించు కోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గౌరవ డాక్టర్, సీతక్క, ఏరియా వైద్యశాలలో మేడే జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ 8,గంటల పనివిదానం కోసం జరిగిన పోరాటం నుండి ఉద్భవించిన జెండా నే ఈ మేడే అన్నారు ఏఐటియుసి ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం మేడే కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ఉపయోగపడే 44, కార్మిక చట్టాలను 4 కోడ్స్ గా కుదించడం వలన లక్షలాది మంది కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుంది. అన్నారు, ఇదంతా కార్పొరేట్ యాజమన్యాలకు కార్మకుల కష్టాన్ని దోసిపెట్టడం కోసమే అన్నారు ఇంకా కనీస వేతనాల చట్టం అమలు చేయడం లేదు అన్నారు, అందుకే పోరాటాలు అనివార్యం అన్నారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, గారు మాట్లాడుతూ కార్మిక వర్గం కనీస వేతనాల కోసం, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్స్ అందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు,, పాల్గొన్నారు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచంధరర్, ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్,ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం డి అంజద్ పాష, సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, ఏఐటియుసి నాయకులు, ఇంజం కొమురయ్య,బోడ రమేష్, మెడికల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు శ్రీనివాస్, కార్యదర్శి పెదకాసు వినోద్,అజిత, భాస్కర్, అనిల్, సివిల్ సప్లై హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కేతపాక సుమన్,రొంటాల రమేష్,మొలుగూరి రాంబాబు, భిక్షపతి, రఘు, భిక్షపతి,పైడి, తదితరులు పాల్గొన్నారు లావుడ్య రాములు,నరేష్, నటరాజ్ ,రత్నం సాంబయ్య, నరేష్,కొయ్యడ లక్ష్మి పాల్గొన్నారు.

## వేసవి సెలవులు మంజూరిపై అంగన్వాడీ టీచర్ల హర్షం

**టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో మంత్రిగారికి ఘనంగా సన్మానం**

ములుగు, మే 1, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు మే 1వ తేది నుండి వేసవి సెలవులు ప్రకటించింది. సెలవుల్లో చిన్నారులు, గర్భిణీలు బాలింతలకు టేక్ హోమ్ రేషన్ ద్వారా గుడ్లు సరుకులు సరఫరా జరుగుతుంది. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అంగన్వాడీ టీచర్లకు వేసవి సెలవులను మంజూరు చేసి టేక్ హోమ్ రేషన్ అమలు చేయడం చాలా సంతోషంగా ఉందని అంగన్వాడీ టీచర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ అసోసియేషన్ ( టీఎన్జీవోస్ అనుబంధం) జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎనగందుల సునీత మరియు టీచర్లు టిఎన్జివోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు మరియు జేఏసీ చైర్మన్ శ్రీ పోలురాజు ఆధ్వర్యంలో ఈరోజు మంత్రివర్యులు శ్రీమతి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూల మొక్క అందజేసి పూలదండ మరియు టోపీతో సత్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య మరియు అంగన్వాడి టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మే డే జెండా ఎగురవేసిన శ్యాంసుందర్

ములుగు, మే 1, ప్రభాతవార్త :

భవన నిర్మాణ కార్మిక సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు మాతంగి శ్యాంసుందర్ మేడే సందర్భాన్ని పురస్కరించుకొని జండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని అలాంటి ఆలోచనలు వెంటనే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు గుండెబోయిన చంద్రయ్య, శ్రీనివాస్, అశోక్, ఓదెలు, కుమార్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



## గాలివానకు ధ్వంసమైన లక్ష్మీ సాయి రైస్ ఇండస్ట్రీస్

**ఈదురుగాలుల బీభత్వానికి లేచి విరిగిన రేకులు**

**పలు యంత్రాలు ధ్వంసం**

**మిల్లులో తడిసిన వరి ధాన్యం, బియ్యం**

**రూ.50 లక్షల వరకు ఆర్థిక నష్టం**

**ప్రభుత్వం ఆదుకోవాలని యజమాని వేడుకోలు**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షం, ఈదురుగాలుల కారణంగా మండలంలోని నారాయణగిరిపల్లె గ్రామ శివారు (రామంజపూర్) లోని లక్ష్మీ సాయి ఇండస్ట్రీస్ లో రైస్ మిల్లు పూర్తిగా ధ్వంసం అయింది. ఫలితంగా సుమారు రూ.50 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్టు రైస్ మిల్లు యజమాని పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే.. మండలం నారాయణగిరి పల్లె (రామంజపూర్) గ్రామ శివారులో ఏర్పాటు చేసిన లక్ష్మీ సాయి ఆగ్రో ఇండస్ట్రీస్ గత సంవత్సరం నుండి సీఎంఆర్ ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. అయితే బుధవారం రాత్రి పెద్ద ఎత్తున వీచిన ఈదురుగాలులు వర్షం కారణంగా రైస్ మిల్లు పైకప్పు పూర్తిగా లేచిపోయి యంత్రాలపై పడడంతో యంత్రాలు సైతం కొంతమేర ధ్వంసమయ్యాయి. పైకప్పు పూర్తిగా లేచిపోవడంతో కురిసిన భారీ వర్షంతో నీటి కారణంగా మిల్లులో ఉన్న ధాన్యం, బియ్యం తడిసి ముద్దయ్యాయి. సుమారు రూ.50 లక్షల వరకు నష్టం వాటిల్లిందని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.



# కాటాపురంలో ఘనంగా మే డే ఉత్సవాలు

**అన్ని ప్రజాసంఘాలు సి ఐ టి యు ఆధ్వర్యంలో ర్యాలీ ,,**

**జెండా ఎగురవేసేను అంగన్ వాడి సంఘం, గిరిజనసంఘం జిల్లాబాధ్యులు చిరంజివి అధ్యక్షతన ఉత్సవం**

*తాద్వాయి ప్రభాతవార్త మే 01*

కూలీల ఐఖ్యతగా ఉంటేనే ఏసమస్యను సాదించవచ్చున్నారు కాటాపురంలో భవన నిర్మాణ కూలీల సంఘం పటిష్టంగా ఉంటు అన్నిసంఘాలను కలుపుకు పోతుందన్నారు. మండల ప్రసిడెంట్ చీట్టునేనిశ్రీనువాస్ ప్రారంభం నుంచి ఎంతొకృషి చేస్తు గ్రామస్తాయి నుంచి మండల స్తాయికి తీసుకెల్లడం ఆయన సేవలను అఅదరు మరువలేరన్నారు కూలీల సమస్యలను అధికారుల దృష్టికి తెస్తూ వాల్ల అభివృద్ది కోసం పాటుపడటం గోప్పవిషయం అన్నారు. విద్దూరంగా రాష్టనేత తురకవీరబాబు మాట్లాడుతూ పేదవరాగాల సమస్యలను ఎలుగెత్తి చాటినప్పుడే వెలుగులోకి వస్తారన్నారు. కాటాపురంలో కూడ అదేజరుగు తుందని తెలిపారు. గతంలో ఇక్కడ మే డె జండా




ఎగురవేయాలంటే ఒకప్పుడు ఎవరేమి అనుకుంటారో అని భయపడేది. కాని ఇప్పుడు భవన నిర్మాణ కార్మికులు మే డే ఉత్సవాలని నిర్వహిస్తు, అందరిని ఆహ్వానిస్తు, కార్మికశక్తి పెద్దది అనెస్థాయికి తేవడం మామూలు విషయం కాదనితెలిపారు. పేర్కొంది జిల్లా అద్యక్షుడు దిడ్డిమోహన్ రావు, గౌడసంఘం జిల్లానాయకులు పులిరవి మాట్లాడుతు ఏదైన అవగాసన ఉంటెనె ముందుకు సాగుతామన్నారు. కార్మికుల సమస్యలపై గట్టిపట్టున్న నాయకులు ఉన్నప్పుడే ఆ సంఘం పైకివస్తుందన్నారు ఏదితనంతట తాను మనముందుకు రాదన్నారు సాదించినప్పుడే కార్మికుల శక్తితెలుస్తుందన్నారు

గుండారపు నిర్మల జెండా ఎగుసవేశారు, అనంతరం అందరికి స్వీట్లను పంపిణి చేశారు గ్రామపెద్దలు,,పులినర్సయ్య, దానుక నర్సింగరావు, పల్నాటిసత్యం, గోపాలచారీ, దేశోజుకోటయ్య,బందెల వెంకన్న,సమ్మయ్య, సారయ్య ,ముట్టేనిలక్ష్మయ్య,పల్నాటిసత్యం , కడెంసత్యం, నామనిశంఖర్, సయ్యద్ హుస్సేన్, బొనగానిశ్రీను, ఆటో ఎన్ టి ఆర్, దిలావర్ ఖాన్, హమాలిసంఘం, అబ్బుపుల్లయ్య, పల్నాటినర్సింహులు, బొప్పారపు బాబు, పల్నాటిరవీ, .అంగన్ వాడీల సంఘం,, గుండారపు నిర్మల, పాలకుర్తి శ్రీకళ, చిట్టెనేనిసరిత, వెంకటలక్ష్మి, నాగమణి ఆయాలు తదితరులు ఉన్నారుభవన నిర్మాణ కార్మికులు,,,, నామనిశంకర్ కాటనర్సింగరావు, కన్నమల్లశ్రీను, సాయిరిశంఖర్, ఎట్టిబాబు, ఎట్టినరేష్, పల్నాటిబాబు, ఆటోకార్మికులు,,, ,ఆటొలక్ష్మన్, రాజు, పర్వతాలసమ్మయ్య, నరేందర్, బెస్తగూంపు పండు, పాషా, కాళ్లమహేష్, అటికవెంకటేశ్వర్లు, ఆటో శ్రీరాములు, నేతకానిగుంపు బాబు, మహిళసంఘాలు

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామసభల ఏర్పాటు

**నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన పోలీస్ శాఖ**

**పోలీస్ వారి సేవలు అభినందనీయం.ఎస్సై తాజుద్దీన్**

*ఏటూరునాగారం రూరల్,మే 01, ప్రభాత వార్త :*

మండలంలోనీ రామన్న గూడెం గ్రామంలో గురువారం స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు, సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ప్రజా శ్రేయస్సు కోసం, నిత్యం ప్రతిరోజు గ్రామాల వారీగా గ్రామసభలు ఏర్పాటు చేసి, ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకొని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామసభల ఏర్పాటు చేయడం ద్వారా సమస్యలు పరిష్కారం చేయడం కోసం పోలీస్ శాఖ సేవలను అందిస్తూ కృషి చేయడం జరుగుతుంది. రామన్నగూడెం గ్రామంలో సైడు కాలువలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తమ దృష్టికి




తీసుకురావడంతో వెంటనే మండల ఎంపీడీవో రాజ్యలక్ష్మి తో మాట్లాడి దగ్గరుండి సైడ్ కాలువలు శుభ్రం చేయించి సమస్య పరిష్కారం చేయడం జరిగింది. గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు కోరడంతో, గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజి జరిగి నీరు వృధాగా పోతుంది, పక్కన సైడ్ కాల్వలు ఉండడంతో త్రాగునీరు కలుషితం అవుతుందని గ్రామస్తులు విజ్ఞప్తి చేయడంతో, సంబంధిత అధికారూలతో మాట్లాడి మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు కాకుండా మరమ్మత్తు పనులు చేపట్టి చర్యలు చేపట్టడం జరుగుతుందని గ్రామంలో సత్వర సేవలు అందించడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని అన్నారు.వర్షాకాలం రావడంతో కరకట్ట కొట్టుకుపోయి గోదావరి వరద నీరు గ్రామాల్లోకి చేరి గ్రామం నీట మునుగుతుంది. ప్రతి ఏడాది వర్షాకాలంలో తమకు గోదారి ముప్పు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ సమస్య ను విన్నవించారు.కరకట్ట వల్ల గోదావరి ముప్పు గ్రామంలోకి వరద నీరు చేరడం గ్రామం నీట మునగడం, సమస్య పరిష్కారం చేయడం కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి పోలీస్ శాఖ సమస్య పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం కరకట్ట నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. పనులు పూర్తి అయ్యేంతవరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్షణ కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేస్తున్న పోలీస్ శాఖ సేవలు అభినందనీయమని ప్రజలు పోలీసుల సేవలను కొనియాడుతున్నారు. గ్రామ సభలు నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ కి గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో రామన్నగూడెం గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం పోరాటాలు

**మండలంలో ఘనంగా మేడే**

*మంగపేట మే 1, ప్రభాతవార్త.*

మంగపేట మండలంలోని కమలాపురంలో బిల్ట్ కార్మికుల ఆధ్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్మిక నాయకులు విజయ రావు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. బిల్ట్ యాజమాన్యం కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, దీనికి కార్మికులందరం ఐక్యత కావలసిన ఆవశ్యకత ఉందని, మన హక్కుల సాధన కోసం నిరంతర పోరాటాలు చేయడానికి ఐక్య సంఘటనగా ఏర్పడి ఉద్యమాలు చేయాలని మాట్లాడారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మానవకుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బాధావత్ రాజు మాట్లాడుతూ దేశ సౌభాగ్యం కోసం, సార్వభౌమత్వం కోసం, దేశ ఆర్థిక పరిపుష్టి కోసం, సమాజ అభివృద్ధి కోసం అనునిత్యం వారి చెమటను ధారపోస్తూ శ్రమించిన కార్మికులు యాజమాన్యకు ఒంటెద్దు పోగోడాల కారణంగా, వారి స్వలాభం కోసం కర్మాగారాలను మూసివేస్తూ కార్మికుల యొక్క హక్కులను కాలరాస్తూ వారు కోట్లకు పడగలుతున్నారు. 2019లో బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ల కారణంగా కార్మికులకు కాస్త కూసో ప్రయోజనం కల్పిస్తున్న 44 చట్టాలను నిర్వీర్యం చేసి వాళ్ల యొక్క హక్కులను కాల రాసింది. దేశంలోని 90 శాతం మంది కార్మికులు అసంఘటిత కార్మిక రంగంలో పనిచేస్తున్న వారికి ఎటువంటి హక్కులు లేకపోగా సంఘటిత రంగంలో పనిచేస్తున్న 10!! కార్మికులకు కూడా ఉన్న హక్కులు కాలరాయపడ్డాయి. మానవ హక్కుల లిరిక ఉమ్మడి వరంగల్ జిల్లా మానవత్వం నాయకులు కర్ణాటక సమ్మయ్య, జిల్లా కమిటీ సభ్యులు చంద్రగిరి శంకర్, తెలంగాణ రైతు కూలి సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లెబోయిన స్వామి, బిల్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## ఏటూర్‌నాగారం వార్త

# జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**టీయూడబ్ల్యూజే ( ఐజేయు ) జిల్లా అధ్యక్షులు షఫీ అహ్మద్**

*ములుగు, మే 1, ప్రభాతవార్త :*



ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను చేరవేస్తున్న జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని టి యు డబ్ల్యూ (ఐజేయు) జిల్లా అధ్యక్షులు షఫీ అహ్మద్ అన్నారు. ఈ మేరకు ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరు కాగా జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. జిల్లాల్లో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ జిల్లా పథకంలో ఇల్లు ఇప్పించలేని ఆయన మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు.

# మండల కేంద్రంలో మేడే సంబరాలు

**(327)ఐ ఎన్, టి, యు, సి. విద్యుత్ కార్మికులు ఏర్పాటు చేసిన, జెండా ఆవిష్కరణ చేసిన మంత్రి సీతక్క**

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*

గురువారం మండల కేంద్రంలో ఐ, ఎన్,టి, యు,సి.విద్యుత్ కార్మికుల సంఘం 327 ములుగు జిల్లా అధ్యక్షుడు దండు రామచంద్రయ్య, డివిజన్ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో మేడే కార్మిక దినోత్సవం పురస్కరించుకొని జండా కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి అనసూయ సీతక్క విచ్చేసి, ఇందిరమ్మ విగ్రహానికి పూలమాల వేసి కార్మిక శాఖ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, అమెరికాలోని షికాగో నగరంలో హే మార్కెట్ ప్రాంతంలో ప్రపంచంలో జరిగిన సమ్మె సందర్భంగా అక్కడ కార్మిక యాజమాన్యులు జరిపిన బాంబు దాడిలో తుపాకుల కాల్పులకు అనేకమంది పోరాట యోధులు చనిపోయారని ఆమె అన్నారు. రక్తంతో తడిసిన గుడ్డ ఎర్ర జెండాగా ఆవిర్భవించిందని అన్నారు. ఆరోజు నుండి మేడే కార్మిక కార్మిక వాళ్లు ప్రకటించడం జరిగింది. ఆనాడు నుంచి ఇప్పటివరకు మేడే ఉద్యమాలు జరుగుతూనే ఉన్నాయి. మే డే అంటేనే కచ్చితంగా కార్మికుల ఐక్యతను కార్మికుల కోసం చేస్తున్న వంటి సమాన పనికి సమాన వేతనం చట్టం మరి ఫలితం మరి మహిళలకు కూడా సమనహక్కులు ఉండాలని అనేక చట్టాలు కూడా రావడం జరిగిందని ఆమె అన్నారు. ఈరోజు మన కార్మిక సంఘంల నాయకత్వంలో ఈ యొక్క ఉత్సవాల నిర్వహిస్తున్నటువంటి విద్యుత్ కార్మికుల సంఘం నాయకులకు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి సి జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, చింత క్రాంతి,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి సుధాకర్,కార్మిక సంఘం జిల్లా నాయకుడుయన మద్దినేని శ్రీనివాస్, జిట్ట సోమయ్య, గణపాక సుధాకర్, పంగ శీను, గొంది కిరణ్, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, రామ్మోహన్, భూక్య రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# రా.. రమ్మని పిలుస్తున్న ఆధ్యాత్మిక పర్యాటకం

**పాలకుర్తి, మే 1 (ప్రభాతవార్త):**
ఆలయం దేవుని సన్నిధి... అక్కడ ప్రశాంతత వాతావరణం కష్టాలన్నీ మరిచిపోయేలా చేస్తుంది. స్వామివారికి ముఖ్యంగా ఆ పరిసరాలలో కాసేపు కూర్చుంటే గొప్ప అనుభూతి మిగులుతుంది. ధ్యానం చేస్తే భగవంతుడే సాక్షాత్కారమైన భావన కూడా కలుగుతుంది. ఆలయ పరిసరాలలో ఎత్తైన కొండలు, పచ్చని చెట్లతో కూడిన వాతావరణం, నిండుకుండలాంటి చెరువులను చూస్తుంటే





ఆధ్యాత్మిక ఆనందం రెట్టింపు అవుతుంది. ఇలాంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు జనగామ జిల్లాలో పర్యాటకులను రా.. రమ్మని పిలుస్తున్నాయి. అలాగే పాలకుర్తి నియోజకవర్గంలో పలుచారిత్రక ఆలయాలు, ప్రాంతాలను అభివృద్ధి చేసి అద్భుతంగా తీర్చిదిద్దడంతో సందర్శకులు సైతం పెరుగుతున్నారు.

**- ప్రకృతి ఒడిలో గుట్టలు..:**
వల్మిడి శివారులోని కొండలను గత ప్రభుత్వం దర్శనీయ స్థలంగా అభివృద్ధి చేసింది. పర్యాటక అభివృద్ధిలో భాగంగా సుమారు రూ.5 నుంచి రూ.7 కోట్లతో నూతన రామాలయాన్ని నిర్మించారు. అంతేకాక మరో మూడు కోట్ల వరకు అదనంగా అభివృద్ధి పనులు చేపట్టారు. 2023లో ఆలయాన్ని ప్రారంభించగా అప్పటి నుంచి భక్తులు, పర్యాటకుల సంఖ్య విపరీతంగా పెరిగింది. కొండపైకి నేరుగా వాహనాలు వెళ్లేలా ప్రత్యేక దారి నిర్మించగా అలాగే దర్శనానికి వెళ్లేందుకు మెట్ల దారిని సైతం ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. రామాలయంతో పాటు శివాలయం కూడా ఉంది. వీటిని సందర్శించాక అక్కడే కూర్చొని సేద తీరేలా ఉద్యానవనం, పగోడాలు సైతం కట్టారు. జనగామ, వరంగల్, తొర్రూరు, తిరుమలగిరి, సూర్యాపేట, నల్గొండ, హైదరాబాద్ నుంచి పర్యాటకులు ఇక్కడికి వచ్చి సేద తీరుతున్నారు. బమ్మెర, పాలకుర్తి లోను పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయడంతో ఈ ప్రాంతాలను ఎక్కువ సంఖ్యలో భక్తులు సందర్శిస్తున్నారు.

**-క్షీరాద్రి దిగువ భాగాన పచ్చందాలతో..:**
సోమేశ్వరాలయ గుట్ట దిగువన సుమారు ఎకరం స్థలంలో సోమనాథుని స్మారక స్థూపం, స్మృతి వనాన్ని తీర్చిదిద్దారు. సుమారు రూ.10 కోట్లతో ఆలయ అభివృద్ధితో పాటు వనాన్ని సైతం అభివృద్ధి చేసి పర్యాటకులను ఆట్టుకునేలా నిర్మాణాలు చేపట్టారు. 13 అడుగుల మేర మహాకవి బసవేశ్వరుడి రాతి విగ్రహం, గ్రంథాలయాలు, ఇతర భవనాలు, పగోడాలు, గోపురాలను రూపొందించారు. ఎత్తైన ప్రహరీ గోడ, పచ్చని గడ్డిని సైతం ఏర్పాటు చేయడంతో పర్యాటకులు భలేగున్నదంటున్నారు. సోమేశ్వరాలయ దర్శనానికి వచ్చే భక్తులు స్మృతి వనాన్ని సందర్శించి సేదతీరుతున్నారూ. చారిత్రక పల్లె బమ్మెర పక్కనే మహాకవి పోతన పేరుతో రామాలయం, ఓ శివాలయం, స్మారక భవనాలను కొలువయ్యాయి. 2017లో అప్పటి ప్రభుత్వం ప్రత్యేక నిధులు ప్రకటించి అభివృద్ధి చేసింది. రూ.7.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. స్మృతి వనం అక్షరాభాష కేంద్రం, గ్రంథాలయం, ఆడిటోరియం, వివిధ కేంద్రాల పనులు చేపట్టగా ప్రస్తుతం కొంత మేర పనులు అసంపూర్తిగా ఉన్నాయి. పోతన బావి, సమాధిని పునరుద్ధించారు పక్కనే లక్ష్మమాంబ వాగు కూడా ఉంది పాలకుర్తి వలిమిడి కొచ్చే పర్యాటకులు కచ్చితంగా బమ్మెరకు వెళ్లి ఆయా ప్రాంతాలను సందర్శిస్తున్నారు.



**- విరివిగా వాహన సౌకర్యాలు..:** వల్మిడి, బమ్మెర, పాలకుర్తి కి రావాలంటే ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేట్ రవాణా సౌకర్యాలు విరివిగా ఉన్నాయి. హనుమకొండ నుంచి ప్రతి 15 నిమిషాలకు, జిల్లా కేంద్రం నుంచి 45 నిమిషాలకు, మహబూబాబాద్ జిల్లా తొర్రూరు, వరంగల్ నుంచి వర్ధన్నపేట మీదుగా ఆర్టీసీ బస్సు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. అలాగే యాత్రికులు, భక్తులకు తగిన సమాచారం ఇచ్చేందుకు అన్ని చోట్ల సమాచార కేంద్రాలు కూడా ఉన్నాయి.

## మల్టీపర్పస్ వర్కర్ల వేతనాలను విడుదల చేయాలి

**-కలెక్టర్‌కు వినతి**

**నల్లబెల్లి, మే 1, (ప్రభాతవార్త)**



గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న 11నెలల వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ సత్య శారదకు వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్యక్రమాలు చేపడుతున్నటువంటి మల్టీపర్పస్ వర్కర్లకు గత 11నెలలుగా వేతనాలు అందక దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెక్క ఆడితే కానీ డొక్కాడని కుటుంబంలో ఉన్నటువంటి మల్టీపర్పస్ వర్కర్ల వేతనాలు ప్రతినెల క్రమం తప్పకుండా అందకపోవడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీరి సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ద్వారా వినతి పత్రాన్ని ప్రభుత్వానికి అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## కార్మికుల దినోత్సవం సందర్భంగా న్యాయవిజ్ఞాన సదస్సు

**జనగామ టౌన్, మే 1 (ప్రభాతవార్త :**



జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవంపై న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ విక్రమ్ మాట్లాడుతూ కార్మికుల హక్కులు వారికి సంబంధించిన చట్టాలు, ఆరోగ్య పథకాలు గురించి విపులంగా వివరించారు. అలాగే కార్మికుల విధులు, బాధ్యతలను పనిచేస్తున్న ప్రదేశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు లేబర్ కార్డు, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ మొదలగు వాటి గురించి వివరించారు. అలాగే సదస్సులో పాల్గొన్న వారికి వారి వారి వృత్తులలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, సమాజంలో ఎలా ప్రవర్తించాలి అనే విషయాలు విపులంగా వివరించారు. ఈ కార్యక్రమానికి ఆటోడ్రైవర్స్, పెయింటర్స్, చిరువ్యాపారస్తులు, మెకానిక్స్, వడ్రంగులు, సోషల్ వర్కర్స్, ఐటిఐ విద్యార్థులు, పేరా లీగల్ వాలంటరీస్ పాల్గొన్నారు.

## ఘనంగా మే డే వేడుకలు

**నర్మెట, మే 1 (ప్రభాతవార్త :**
ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేను వామపక్షాలు గురువారం మండలంలో ఘనంగా నిర్వహించాయి. సిపిఎం సిపిఐలు పార్టీ జెండా ఆవిష్కరణలు గావించి మేడే వర్ధిల్లాలి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం మండల బాధ్యుల ప్రజ్ఞాపురం నరసింహులు, పందుగ రాజారాం, శీను, రమేష్, నరేష్, ఆశాలు, శ్వేత, మంగ, చంద్రకళ, సిపిఐ రాష్ట్ర మహిళా కౌన్సిల్ సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, మండల కార్యదర్శి ప్రశాంత్ రెడ్డి, దేవరకొండ పద్మ, మధుగాని స్వామి, ఎర్రబోయిన లచ్చమ్మ, దొండకాయల వెంకటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో రెపరెపలాడిన కార్మిక జెండా

**చెన్నారావుపేట, మే 1, (ప్రభాతవార్త**




మండలంలో మేడే సందర్భంగా కార్మిక జెండా రెపరెపలాడింది. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు వల్లెపు సారయ్య అలాగే ఆటో యూనియన్ అధ్యక్షుడు బండారి సత్యం, హమాలీ యూనియన్ అధ్యక్షుడు ఎదురబోయిన సాంబయ్య, మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి పత్తి అనంతరెడ్డి, సహాయ కార్యదర్శి గుగులోతు నర్సింహా, బర్ల నర్సయ్య, జన్ను సాంబయ్య, కూతురు దామోదర్‌రెడ్డి, బొంత కొమురయ్య, ముదురు కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

**-సిపిఎం ఆధ్వర్యంలో....:** కార్మిక దినోత్సవ వేడుకలు సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని చెన్నారావుపేట పాపయ్యపేట, ఉప్పరపల్లి, లింగగిరి, లింగాపురం గ్రామాల్లో సిపిఎం వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో కార్మిక జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ఏరియా కమిటి కార్యదర్శి నమిండ్ల స్వామి, జిల్లా కమిటి సభ్యుడు పరికి మధుకర్, జన్ను రమేష్, జనార్దన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, అబ్బదాసి అశోక్, కాటస్వామి, లచ్చక్క, రామక్క, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

**-బిఆర్‌టియు ఆధ్వర్యంలో....:** మండలంలోని అమీనాబాద్ గ్రామంలో బిఆర్‌టియు ఆధ్వర్యంలో కార్మిక మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో తాపి సంఘం అధ్యక్షులు నాగేంద్రచారి, హమాలీ సంఘం అధ్యక్షుడు మేడి సాంబయ్య, సొసైటి చైర్మన్ మురహరి రవి, అమ్ము రాజేష్, కడారి సాయిలు, గౌరవ అధ్యక్షులు మంగళగిరి సదయ్య, నాంపెల్లి రాజు, కర్నాకర్, శీలం రాజు, దార భాస్కర్, మొతిలాల్, మరాటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయా కార్మిక సంఘాల బాధ్యులు మేడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## అసత్యపు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు

**నెక్కొండ, మే 1, (ప్రభాతవార్త**
బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపై అసత్యపు ఆరోపణలు చేయడం సిగ్గు చేటని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు బక్కి నరేష్ అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్యపై పోలీసులు రౌడీషీటర్ ఓపెన్ చేశారని అందుకు కారణం కాంగ్రెస్ నాయకులని చెప్పడం సిగ్గుచేటన్నారు. నేరచరిత్ర కలిగి కేసులు ఉన్న వారిపైన పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకుంటారని అందులో కాంగ్రెస్ పార్టీ ప్రమేయం ఏముందని ప్రశ్నించారు. సంగాని సూరయ్యపై పలు రకాల కేసులు ఉన్నాయని అతను గ్రామాల్లో కార్యకర్తలను రెచ్చగొట్టి కేసులు పెట్టించడం సరికాదన్నారు. మండలంలో అక్రమ కేసులు పెట్టడానికి గతంలో బిఆర్ఎస్ నాయకులు పోలీసులను వారి ప్రభుత్వంలో ఇబ్బందులకు గురిచేసిన మాట మాస్తవం కాదా అని ప్రశ్నించారు. నెక్కొండ ఎస్‌ఐపై ఆరోపణలు చేయడం సరికాదని తెలిపారు. అసలు రౌడీ షీట్ అనేది ఎస్ఐ చేశారా ఏసీపీ చేశారా అనేది కూడా తెలియకుండా ఎస్ఐపై ఆరోపణలు చేయడం దివాలకోరుతనానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, గుండ్రపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బోళ్ల శివకుమార్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్, నెకొనంకడ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్రబోయిన శ్రీకాంత్, నాయకులు రామారావు, రాము, ఎండి. అప్జల్, భూక్యా మిట్టునాయక్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



వేసవి ఉచిత క్రీడా శిబిరాలను చిన్నారులు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి శిబిరాలను గురువారం జిల్లా కేంద్రంలోని ఓ సిటీ స్టేడియంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు తమకు నచ్చిన క్రీడా అంశాన్ని ఎంపిక చేసుకొని అందులో రాణించాలన్నారు. మే 1 నుండి జూన్ 6 వరకు జరిగే వివిధ క్రీడా అంశాల్లో కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు పర్యవేక్ష ణలో మెలకువలు నేర్చుకొని ఆటలో రాణించాలన్నారు. అనంతరం శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 10 గ్రామీణ ప్రాంతాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నేటి నుంచి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ క్రీడా శిక్షణలతో పాటుగా అర్బన్ (పట్టణ) ప్రాంతాలకు సంబంధించిన పిల్లలను కూడా క్రీడారంగంలో ప్రవేశం కల్పించి అటు శారీరకంగా ఇటు మానసికంగా దృఢంగా ఉండేలా తయారు కావాలనే ఉద్దేశంతో స్థానిక ఓ సిటీ స్టేడియంలో ఒలంపిక్‌లో గుర్తింపు ఉన్న ఖోఖో, క్రికెట్ మరియు జూడో క్రీడా అంశాల్లో కోచ్‌లు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలలో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని, క్రీడల ద్వారా కలిగే ప్రయోజనాలు , ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని కలెక్టర్ అన్నారు. వేసవి సెలవులలో ఉన్న సమయాన్ని సక్రమమైన ప్రణాళికతో క్రీడలలో చేరాలన్నారు. ఈ సందర్భంగా అర్బన్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల శిక్షకులకు క్రీడా సామగ్రిని జిల్లా కలెక్టర్ గారి చేతుల అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్‌సంధ్యారాణి, జిల్లా యువజన క్రీడల అధికారి సత్య వాణి, తహసీల్దార్ ఇక్బాల్, ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ కైలాష్ యాదవ్, ఓయాసిస్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ పరంజ్యోతి , జెఎస్డబ్ల్యు స్పోర్ట్స్ బోర్డ్ కన్వీనర్ దిలీప్ జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ సంజీవ్ , క్రీడాకారులు తల్లిదండ్రులు వాకర్స్ పాల్గొన్నారు.

## శ్రమ దోపిడి నిర్మూలనకు కార్మికులు ఐక్యంగా పోరాడాలి

**టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు డి కిరణ్ కుమార్**

**టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవం**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



అన్ని రకాలుగా శ్రమదోపిడికి గురి అవుతూ పనికి తగ్గ వేతనం లభించక వెట్టిచాకిరి చేస్తున్న కార్మికులు కనీస వేతనాల కోసం ఐక్యంగా పోరాడాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు డి కిరణ్ కుమార్ పిలుపు ఇచ్చారు .గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను పురస్కరించుకొని టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ ఉద్యమ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ నాడు ఎనిమిది గంటల పని కోసం జరిగిన పోరాటమే ఉద్యమంగా మారి మేడే గా మారిందని అన్నారు. అన్ని రకాలుగా సమాజంలో దోపిడీకి గురవుతున్న కార్మికులకు న్యాయం చేయడానికి కార్మిక చట్టాలను సవరించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్నారు .ఇంకా ఈ కార్యక్రమంలో పూర్వ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్బర్ల వెంకటరెడ్డి, టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రవీందర్ రాజు, పెండెం రాజు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ సుజన్ ప్రసాదరావు, వరంగల్ జిల్లా కోశాధికారి రవూఫ్ ,జిల్లా కార్యదర్శులు సిహెచ్ లింగారావు, సిఎస్ఆర్ మల్లిక్, కె సదానందం, కుమారస్వామి, గుండు కర్ణాకర్ , పాక శ్రీనివాస్, కె సదానందం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## విప్లవాల యుగం మనది విప్లవిస్తే జయం మనది

**మేడే సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు పోడేటి.. రవి**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి..*



మండలంలోని వివిధ గ్రామాలలో కార్మికుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం తో పాటు దామెర గ్రామంలో కార్మికులు వ్యవసాయ కూలీలు తాపీ మేస్త్రిల సంఘం హమాలి సంఘం జీతగాళ్ల సంఘం. గొర్ల కాపర్ల సంఘం. ఆటో యూనియన్ లారీ యూనియన్ మొదలగు కూలీల సంఘ నాయకుల ఆధ్వర్యంలో మేడే సంబరాలను ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ కార్మికుల కోసం చికాగో లో పుట్టి దాదాపు ప్రపంచ దేశాలకు విస్తరించింది ఈరోజు భారతదేశంలో కార్మికుల హక్కుల కోసం రక్తం చిందించిన ఈరోజు మేడే కార్మికుల పని దినాల కోసం 12 గంటల నుండి 8 గంటల వరకు కుదించిన కార్మికుల శ్రమ ఫలితమే ఈరోజు మేడే సంబరాలు జరుపుకోవడం ఘమనర్వం అన్నారు కార్మికులు శ్రమజీవులుగా ఫ్యాక్టరీల్లో కూలీలలో శ్రమ దోపిడీ చేస్తున్న భూస్వామ్య వ్యవస్థలను దోపిడికి విరుద్ధంగా ఈరోజు కార్మికుల దినోత్సవం జరుపుకోవడం ఆనందదాయకమని పాలేరు సంఘం.గ్రామ అధ్యక్షులు కొమురయ్య ఈ సందర్భంగా అన్నారు.....మేడే సందర్భంగా. జెండా ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు వారిలో పొడేటి రవి జక్కుల సమ్మయ్య చాకలి రవి. పొడేటి.రవి చిట్యాల దయాకర్. సుధాకర్. మొగిలి ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాతూరి చంద్రమౌళి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాంసింగ్ కడారి సుధీర్ మాజీ ఎంపిటిసి గొర్రె ఆదాం మాజీ సర్పంచ్ గుండా ప్రతాపరెడ్డి అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ మాజీ గ్రామ శాఖ టిఆర్ఎస్ అధ్యక్షులు మోరె బాబురావు. నాయకులు రవీందర్ రెడ్డి కార్మిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులు కోసం పోరాడే పండుగ మే డే

**31 వ డివిజన్ కార్పొరేటర్ మామిల్ల రాజు**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

కార్మికుల హక్కుల కోసం పోరాడే పండుగ మే డే అని గ్రేటర్ వరంగల్ 31 వ డివిజన్ కార్పొరేటర్ మామిల్ల రాజు అన్నారు.గురువారం మే డే సందర్భంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని న్యూ శాయంపేట్ సర్కిల్ వద్ద శ్రీ రాజరాజేశ్వర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మే డే పర్వదినాన కార్మికుల ఐక్యత చాటేందుకు ఎర్రజెండాను స్థానిక కార్పొరేటర్ మామిల్ల రాజు ఎగురవేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక లోకం కదం తొక్కి తమ హక్కులను సాధించుకున్న రోజే ఈ మే డే అన్నారు. ఈ సందర్భంగా శ్రామికులందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆటో యూనియన్ అధ్యక్షుల ఎన్నిక జరిగింది ఈ ఎన్నికల్లో యూనియన్ అధ్యక్షులుగా వేల్పుల సాంబమూర్తి ఉపాధ్యక్షులుగా గుండు గోవర్ధన్, క్యాషియర్ గా రసమల్ల సురేష్ ఎన్నికయ్యారు. వారికి కార్పొరేటర్ రాజు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .




## వీరభద్రునికి మహిళా నేతలు ప్రత్యేక పూజలు

*భీమదేవరపల్లి మే 1 (ప్రభాతవార్త):*



తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్రునికి మహిళా కాంగ్రెస్ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం రోజున హసన్పర్తి మండల మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు బత్తుల స్వాతి ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ నేతలు ప్రత్యేక పూజలు జరిపి ముడుపు కట్టిన అనంతరం వారు మాట్లాడుతూ హనుమకొండ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అయిన పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందిస్తూ ప్రజలను నాయకులను కార్యకర్తలను ఆదుకుంటూ మంచి మనసున్న నేతగా పేరు సంపాదించుకొని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న పింగిరి వెంకటరామ నరసింహారెడ్డి కి హనుమకొండ జిల్లా డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని ప్రత్యేక పూజలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప హసన్పర్తి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జోరుకు పూల ధర్మసాగర్ మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు మోట్టె యామిని మడికొండ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గండజ్యోతి ధర్మసాగర్ గ్రామం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొమురమ్మ భీమదేవరపల్లి ఎస్సీ సెల్ మహిళా ప్రధాన కార్యదర్శి అంబాలమంజుల తదితర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు

## ఘనంగా కార్మిక దినోత్సవం

**కేంద్ర ప్రభుత్వమే కార్మికుల హక్కులను కాల రాస్తుంది: సిపిఐ**

*భీమదేవరపల్లి మే 1 (ప్రభాతవార్త):*



ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని సిపిఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం రోజున మండల పరిధిలోని గ్రామాలతో పాటు ముల్కనూర్ తెలంగాణ స్తూపం వద్ద సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై అరుణ పతాకాన్ని ఎగురవేసి అనంతరం వారు మాట్లాడుతూ 1886న చికాగోలో శ్రమ దోపిడికి వ్యతిరేకంగా శాంతియుత ర్యాలీ చేస్తుండగా కార్మిక ఉద్యమాన్ని అణిచివేసేందుకు పెట్టుబడిదారులు పోలీసులతో కార్మికులపై కాల్పులు జరపగా కార్మిక ప్రాణ త్యాగాల ఐక్యత తో పుట్టిందే మే డే అని గుర్తు చేశారు. కార్మికులు ఎన్నో పోరాటాలు ప్రార్థన తాగాలి చేసి 44 చట్టాలను రూపొందించుకుంటే కేంద్ర బిజెపి ప్రభుత్వం చట్టాలను రద్దు చేసి నాలుగు కోట్లుగా తీసుకురావడం జరిగిందని అన్నారు. సమాన పనికి సమాన వేతనం అడిగే హక్కు సమ్మె చేసే హక్కు సంఘం పెట్టుకునే హక్కు లాంటి పోరాడు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయడంతో ఎనిమిది గంటల పరిధినాన్ని 12 గంటలకు పెంచిందని ఆందోళన వ్యక్తం దేశంలో అన్ని రంగాల్లో పనిచేస్తున్న 55 కోట్ల కార్మికులను మోసం చేసి ఆదానే అంబానీ పెట్టుబడి కార్పొరేట్ పెట్టుబడి శక్తులకు దేశ సంపదను అప్పచెప్పి కార్మిక వర్గాన్ని బానిసయుగంగా తీసుకుపోయి కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కుల రాస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొంగల రామచంద్రారెడ్డి ఆదరి రమేష్ మార్పు కృష్ణారెడ్డి సుంచు కుమారస్వామి సంజీవరెడ్డి బోడ బాలరాజు కంభంపల్లి కిషోర్ గౌడ తిరుపతి జగన్ తదితరులు పాల్గొన్నారు

## జనగామ వార్త



## డీఈవోగా బాధ్యతలు చేపట్టిన భోజన్న

జనగామ టౌన్, మే 1 ప్రభాతవార్త : 



నూతన డీఈవోగా భోజన్న పదవీ బాధ్యతలు తీసుకున్నారు. ఈసందర్భంగా గురువారం జనగామ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషాను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందచేశారు.

## సిపిఐ, సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

రఘునాథపల్లి, మే 1 ప్రభాతవార్త : 




ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా సిపిఐ, ఏఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి జెండాను ఆవిష్కరించి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా గబ్బెట, కంచనపల్లి కోడూరు, బానాజీ పేట, నారాయణపురం, ఇబ్రహీంపురం, కుర్చపల్లి, ఖిలాషాపురం, మేకలగట్టు గ్రామాలలో మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు మడికంటి సోమన్న, గొరిగే సోమయ్య, జనగాల అంజయ్య, వెంకటేశ్వర్లు, సాధంఅశోక్, కాయితాల రాములు, పందుగ మల్లేశం, కోన్ రెడ్డి, నర్సి రెడ్డి, సురుగు రమేష్, బిర్రు నాగేష్, తుడి రేణుబాబు, శ్రీనివాస్, బుచ్చన్న, పసుల దానియెల్, కందుకూరు మల్లేశం, నాల్కపల్లి దావీదు, చిట్యాల ఉప్పలయ్య, ఇటికాల అమ్మాజీ, అడ్డూరి శ్రీనివాస్, శాడఎల్లయ్య, ఉడుముల జయమ్మ, కావటి కీర్తిక, ముప్పిడి ఎల్లయ్య, శాట్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## పల్లపు స్పందనకు సన్మానం

బచ్చన్నపేట, మే 1 ప్రభాతవార్త : 

బచ్చన్నపేట మండలంలోని బండనాగారం గ్రామానికి చెందిన పల్లపు రామకృష్ణ (ఫీల్డ్ అసిస్టెంట్) రెండవ కూతురు పల్లపు స్పందన పదవ తరగతి ఫలితాలలో మండల మొదటి ర్యాంక్, మొదటి కూతురు పల్లపు తేజస్విని ఇంటర్మీడియట్‌లో 986మార్కులు సాధించింది. ఈసందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు వారికి శాలువ సన్మానంతోపాటు కొమురవెల్లి దేవస్థానం ధర్మకర్త కొప్పురపు జయ ప్రకాష్‌రెడ్డి నగదు బహుమతి అందించారు. భవిష్యత్తులో ఇలాగే మంచి చదువులు చదివే విద్యార్థులకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ సహాయ సహకారాలు అందించడానికి ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు, చల్ల రమేష్ రెడ్డి, చల్లా సురేందర్ రెడ్డి, ఇజ్జగిరి పరుశురాములు, ఇజ్జగిరి కరుణాకర్, ఇజ్జగిరి నరేష్, గౌరారం సిద్దులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల రక్తంతో తడిసిన ఎర్రజెండా పోరాటం ఆగదు

**- మాజీ ఎమ్మెల్యే సిహెచ్. రాజారెడ్డి**

జనగామ, మే 1 ప్రభాతవార్త : 

8 గంటల పనికోసం తమ ప్రాణాలను అర్పించిన కార్మికుల రక్తంలోనుండి పుట్టిన ఎర్రజెండా పోరాట ఫలితంగా సాధించిన ఎనిమిది గంటల పనిని, నేడు బిజెపి మోడీ ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న చట్టాలను రద్దుచేసి, నాలుగు కోడ్స్‌గా కార్మిక వ్యతిరేక చట్టాలను తేవడాన్ని రద్దయ్యేంతవరకు పోరాడాలని, అదే మేడే శపథంగా దీక్ష పూనాలని మాజీ ఎమ్మెల్యే సిహెచ్. రాజారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జనగామలో ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాలైన షాప్స్ అండ్ గ్రీన్ మార్కెట్ హమాలి యూనియన్, జనగామ వ్యవసాయ మార్కెట్ అగ్రికల్చర్ హమాలి యూనియన్, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో 10సెంటర్లలో జెండాలు ఎత్తుకొని, సిపిఐ జనగామ జిల్లా కార్యాలయం ముందు నుండి భారీప్రదర్శనగా, రైల్వే స్టేషన్, పోలీస్ స్టేషన్, నెహ్రూ పార్క్, గాంధీ సెంటర్, ఆర్టీసీ బస్టాండ్‌లో జెండా ఎగురవేసి ప్రెస్టన్‌గ్రౌండ్‌లో




ఏఐటీయూసీ నాయకులు మొటే శ్రీశైలం, గుండెల్లి రాజు అధ్యక్షత జరిగిన బహిరంగ సభలో రాజారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 139 సంవత్సరాల క్రితం ఎనిమిది గంటల పని కోసం అమెరికాలోని చికాగో నగరంలో కార్మిక హక్కుల సాధన కోసం పోరాటం జరుపుతున్న కార్మికులపై యాజమాన్య గుండాలు పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణించి, గాయపడిన కార్మికుల రక్తం కాలువలై ప్రవహిస్తున్నదాంట్లో ముంచిన ఎర్రజెండా ఏ నేటి మన కార్మికుల జెండా అని, అంత పవిత్రమైన జెండా సాధించుకున్న పోరాటాలను, బీజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంపన్న వర్గాలకు ఇప్పటివరకు పోరాడి సాధించుకున్న 49కార్మికులకు ఉపయోగపడే చట్టాలను రద్దు చేసి, కార్మిక హక్కులను రద్దుచేసి బానిసలుగా మార్చే నాలుగు కోడ్లను తీసుకురావడన్ని ఏఐటీయూసీ, సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని, వాటి రద్దయి ఎంతవరకు కార్మికులు ముక్తకంఠంతో ఏకమై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు నాలుగు కోడ్స్ రద్దు చేయడానికి మే 20తేదీన దేశవ్యాప్తంగా కార్మిక సమ్మెలకు జనగామ కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, చామకూర యాకూబ్, మోడీ శ్రీశైలం, దయా నగేష్ గుండెల్లి రాజు యాకయ్య, భూమల ఐలయ్య, బుడిగ వీరస్వామి, తిప్పరపోయిన సిద్దులు, చామకూర తిరుమలేష్, సింగరయ్య. బిచ్చ, సిపిఐ జిల్లా నాయకులు చొప్పరి సోమయ్య, గూగుల్ లోతు సఖి, చింతకింది అరుణ, పుప్పాల ఐలయ్య ,బాణాల వెంకన్న, సుదర్శనం, కొలనుకొండ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం

బచ్చన్నపేట, మే 1 ప్రభాతవార్త : 

సీపిఎం పార్టీ సిఐటియు ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఎర్రజెండాలు ఎగురవేసి ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ ఆనాడు అమెరికా దేశంలో చికాక్ నగరంలో 18పని గంటలకు వ్యతిరేకంగా కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తున్న సందర్భంగా పాశవిక ప్రభుత్వం కార్మికులపై కాల్పులు జరిపి వేలాది మంది కార్మికులను పొట్టన పెట్టుకుందన్నారు. అప్పటినుండి ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో రోజుకు 18గంటల పని వేళలు మార్చి ఎనిమిది గంటల పనిదినాలు పోరాడి సాధించుకున్నారని కానీ నేడు దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ 29రకాల కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నాలుగు రకాల



లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక హక్కులను హరించి వేస్తుందని అలాగే రైతులను అనుగదొక్కే రైతులపై నల్ల చట్టాలు తీసుకువచ్చి ప్రజలపై ధరలబారాలు మోపుతూ అనేక ఇబ్బందుల గురి చేస్తుందని కనీస వేతనాలు అమలు చేయకుండా దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేట్‌పరం చేస్తూ కార్పొరేట్ వ్యక్తులకు ఊడిగంచేస్తుందని, ఈ కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా మే డే అమరవీరుల స్పూర్తితో భవిష్యత్తులో పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిఐటియు నాయకులు అన్నెబోయిన రాజు, రావుల రవీందర్ రెడ్డి, మనలాపురం ఎల్లయ్య, బైరగుని బలరాములు, బండ కింద బాల నారాయణ, పర్వతం నర్సింలు, పూజ ఎల్లయ్య, తాడెం రాములు, కొండ ఈదమ్మ, మన్నే లక్ష్మీ, కల్పన, రామగుల్లా అశోక్, కంత్రి ఐలయ్య, మనోహర్ బోదాసు, సుధాకర్, గంగారమైన సమ్మయ్య, బుర్రి సుధాకర్, గంధ మల్ల నరసింహ స్వామి, కడకంచి బాలరాజు. గంగరమైన బుచ్చమ్మ, నీళ్ల హంసమ్మ, కొమ్ము శిరీష, బాశెట్టి శోభ, గంగారమైన హరిస్వర్ణ, సుంచు కవిత తదితరులు పాల్గొన్నారు.

# కులగణనలో తెలంగాణరాష్ట్రం దేశానికి ఆదర్శం

**-పీసీసీ సభ్యులు**

**చెంచారపు శ్రీనివాస్ రెడ్డి**

జనగామ టౌన్, మే 1 ప్రభాతవార్త : 

దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలంటూ రాహుల్, సోనియా గాంధీలు చాలా కాలంగా చేస్తున్న డిమాండ్ పట్ల ఎట్టకేలకు గురువారం జరిగిన క్యాబినెట్ భేటీలో మోడీ సర్కార్ దేశవ్యాప్తంగా కులగణనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడితోనే కేంద్ర ప్రభుత్వం కులగణనకు అంగీకారం తెలిపిందని, కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం చేపట్టిన కులగణన ఆధారంగా బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో



42శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన ఆధారంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం చేసే జనాభా లెక్కల్లో కులగణన చేస్తామని పేర్కొనడం సంతోషంగా ఉందన్నారు. ఇది ఒక్క విప్లవాత్మకమైన చర్యగా తాను అభివర్ణిస్తున్నట్టు చెప్పారు. దీనిద్వారా సామాజిక రుగ్మతలుతొలగి అందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. 2025లో జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ చేసిన డిమాండ్‌తో కేంద్రం నిర్ణయించిందన్నారు. క్యాబినెట్ భేటీ అనంతరం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ మేరకు సంచలన నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ నిర్ణయంతో 94ఏళ్ళ తర్వాత దేశవ్యాప్తంగా కులగణన జరగనుంది. ఇదొక చారిత్రాత్మక నిర్ణయమనే చెప్పాలన్నారు. 1931లో కులగణన తర్వాత 2011దాకా కులగణన జరగలేదని, 2011లో సామజిక ఆర్థిక కులగణన చేపట్టినప్పటికీ అది పూర్తిస్థాయి కులగణన కాదని విమర్శలున్నాయి. ఈ సర్వేలో సమగ్ర కులజాబితా వెల్లడించలేదని విమర్శలున్నాయి. బీసీ కులగణన పట్ల రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, రేవంత్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బచన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, జిల్లా సందీప్, మాజీ ఎంపీటీసీ నీలరమేష్, హరిక్రిష్ణ, మ్యాకల రమేష్, అఖిల్ మాల, యూత్ కాంగ్రెస్ జనగామ మండల ఉపాధ్యక్షులు బక్క ప్రవర్ధన్, అజయ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే ఉత్సవాలు

నర్సంపేట, మే 1, (ప్రభాతవార్త)

ప్రపంచ కార్మిక దినోత్సవం 139వ కార్యక్రమాన్ని గురువారం నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కమ్యూనిస్టు పార్టీలు, కార్మిక సంఘాలు ఆటో యూనియన్ సంఘాల ఆధ్వర్యంలో జెండాలు ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కోరబోయిన కుమరస్వామి, హన్మకొండ శ్రీధర్, పట్టణంలో 14 సెంటర్లలో ఎర్రజెండాలు ఆవిష్కరించి ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండవీటి బాలకృష్ణ, కందికొండ రాజు తదితరులు పాల్గొన్నారు. ఏఐఎఫ్టియు న్యూ ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేషం, ఈర్ల పైడి, ఎల్లన్న, రామ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పిఆర్‌టియు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు నల్లా భారతి, జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, కొల్లూరి లక్ష్మీనారాయణ, పాలడుగుల రమేష్, పెరుమాండ్ల రవి, నాయిని వేణుచంద్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పంజాల రమేష్, అక్కపెల్లి రమేష్, గడ్డం యాకయ్య, పాల కవిత, యాకుబ్‌లు పాల్గొన్నారు. అదేవిధంగా సిఐటియు, ఏఐటియుసిల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చికాగో అమరులు తమ సాహసాలతో త్యాగాలతో ఎర్రజెండాలతో పోరాటాలు నిర్వహించారని పోరాడితే పోయేది ఏమి లేదు బానిస సంకెళ్ళ తప్పా అని అన్నారు. అసంఘటిత రంగంలో కార్మికులకు సమగ్ర చట్టం తేవాలని, ప్రపంచ కార్మికులంతా ఏకం



కావాలని పిలుపునిచ్చారు.

**దుగ్గొండిలో....:** ప్రపంచ కార్మికులు హక్కుల సాధన కోసం చేయి చేయి కలిపి నిరంతరం పొటుపడాలని తాడు రాష్ట్ర సలహాదారుడు శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు, స్థానికులను క్షేమంగా గమ్యానికి చేరుస్తారన్నారు. కార్మికులు హక్కుల సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, తాడు అధ్యక్షుడు బూర రామకృష్ణగౌడ్, నర్సింహ, దండు రాజు, పైడి భాస్కర్, శంకర్, పొగాకు దేవేందర్, గోవింద అశోక్, రవిచందర్, ఎండి.పాషా, వల్ల సురేష్, బుర్రి రాజేందర్, వాసం రాజు, సాంబమూర్తి, శివ, దయాకర్, ప్రశాంత్, సతీష్, పెద్దరాజు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రం రేబల్లె లక్ష్మీపురం, తిమ్మంపేట, అడవిరంగాపురం గ్రామాల్లో ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను పురస్కరించుకొని ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగతి మల్లికార్జున్, నాగెల్లి కొమురయ్య, ఎల్లబోయిన రాజు, బత్తిని కుమారస్వామి, సాంబయ్య, శంకర్, చింత బుచ్చయ్య, మాజీ సర్పంచ్ ఎండి.హుస్సేన్, గీసపాక కొమురయ్య, సురేందర్, గాంధీ, చేరాలు, ఐలోని, చందర్‌రావు, సుధాకర్, సిరిబొమ్మల భాస్కర్, గటికి మొగిళి, కుమారస్వామి, కిరణ్, బాబురావు తదితరులు పాల్గొన్నారు. సిపిఎం జిల్లా నాయకులు ఈసంపెల్లి బాబు, దుగ్గొండి మండల కార్యదర్శి బొల్ల సాంబయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల కృష్ణారెడ్డి, నాయకులు, పుచ్చకాయల నర్సింహారెడ్డి, అక్కపెల్లి సుధాకర్, పర్లపల్లి రవి, పల్లె నర్సింహారెడ్డి, నల్లగొండ మొగిళి, కొంగర నర్సింహస్వామి, పేరబోయిన సాయిలు, సిఐటియు నాయకులు పుట్టపాక రాజేందర్, ఏఐఎఫ్టియు న్యూ ఆధ్వర్యంలో భూమ అశోక్, నల్లగొండ రాజ్‌కుమార్, సతీష్‌కుమార్, శివరాత్రి కుమార్, ఎలకంటి స్వామి, శ్రీరాముల ప్రశాంత్, మండలంలోని చలపర్తి, గిర్నిబావి న్యూముబారక్ రైస్‌మిల్లు వద్ద అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రవి, సోనబోయిన ఐలయ్య, కుక్కముడి కట్టయ్య, మిట్టపెల్లి సదానందం, శ్రీపతి రాములు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ నాయకులు ద్యాగం శివాజీ, బూసాని యాకాంబ్రం, తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....** :గురువారం మేడే దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ కార్మిక సంఘాలు వివిధ పార్టీల అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఆవిష్కరించి మేడే శుభాకాంక్షలను తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధిక గంటల పనిపెంపు చట్టాన్ని తీసుకురావడం బాదాకరమని ఈ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకొని వివిధ రకాల కార్మికులకు పనికిదగ్గ వేతనాలు అందేవిధంగా చూడాలని వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రపంచ కార్మికులు ఏకమైన రోజుగా మే నెల మొదటి తేదిని మేడేగా నిర్వహించుకుంటారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఐఎఫ్‌టియు, ఏఐఎఫ్‌టియు న్యూ సంఘాల జిల్లా నాయకులు, మండల నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పిల్లలను పెంచడంపై తల్లిదండ్రులకు ఒక నైపుణ్యంగా అలవర్చుకోవాలి

నర్సంపేట, మే 1, (ప్రభాతవార్త)

ప్రస్తుత సమాజంలో పిల్లలను పెంచడం అనేది తల్లిదండ్రులకు ఒక నైపుణ్యంగా అలవర్చుకోవాలని శ్రీ గురుకులం విద్యాసంస్థ చైర్మన్ మోతే సమ్మిరెడ్డి అన్నారు. గురువారం మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ సంజీవిని ఆశ్రమంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో బాలలను ఆన్లైన్ వేధింపుల నుంచి రక్షించడం అనే అంశం పైన తల్లిదండ్రులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ యొక్క సదస్సుకు మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మోహన్ రావు అధ్యక్షత వహించగా ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మోతేరెడ్డి హాజరై మాట్లాడుతూ ఈ యొక్క డిజిటల్ ప్రపంచంలో పిల్లలు పెద్దలు అందరూ కూడా ఇంటర్నెట్‌ను వినియోగించడం జరుగుతుందని ఈ ఇంటర్నెట్ వలన అనేక లాభాలతో పాటు నష్టాలు కూడా



ఉన్నాయని అయితే ఈ నష్టాలు ఎక్కువగా పిల్లలకు ఉంటున్నాయని పిల్లలు ఆన్లైన్ వినియోగించడంలో ఇంటర్నెట్ వినియోగించడంలో సరైన అవగాహన లేకపోవడం వలన అనేక రకాలుగా వేధింపులకు గురయ్యే అవకాశం ఉందని దీన్ని తెలుసుకోవాల్సిన బాధ్యత మరియు పిల్లలు మొబైల్ వినియోగంలో వారిని పర్యవేక్షించడం అనేది తల్లిదండ్రుల యొక్క ముఖ్య కర్తవ్యంగా భావించాలని అంతేకాకుండా పిల్లలు వారికి ఎదురైనా ఇబ్బందులను తల్లిదండ్రులకు స్నేహపూర్వకంగా చెప్పుకునే విధానంగా పిల్లలు మరియు తల్లిదండ్రుల మధ్య స్నేహపూరిత వాతావరణం ఒక్క నమ్మకం ఏర్పాడాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం అనంతరం మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ మరియు ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మగ్గం శిక్షణకు హాజరైన మహిళలకు సర్టిఫికేట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కో ఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఫైనాన్స్ మేనేజర్ అజయ్ కుమార్, యూత్ అంబాసిడర్స్ డి మధుమతి, దేవిక స్వయంకృషి సేవా సంస్థ కార్యదర్శి బెజ్జంకి ప్రభాకర్, ప్రతిభ స్వచ్ఛంధ సంస్థ కార్యదర్శి గిరగాని సుదర్శన్ గౌడ్, సంకినేని జ్యోతి, దర్శనపలిల రమాదేవి, ఇన్ఫ్రక్టర్స్ లక్ష్మీ, పరిఫాతో పాటు సుమారు 60 మంది పేరెంట్స్ హాజరయ్యారు.

# పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

దుగ్గొండి, మే 1, (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాలు నిరుపేదలకు వరం లాంటివని ఎంపిడివో లెక్కల అరుందతి అన్నారు. మండలంలోని బిక్కాజిపల్లి, దేశాయిపల్లి గ్రామాల్లో గురువారం ఇందిరమ్మ గృహాల సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి గృహాలను అందే విధంగా చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో పంచా యతీ కార్యద ర్శులు దిలీప్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

## 1700 ఆంజనేయ స్వామి మాలధార భక్తులు

నర్సంపేట, మే 1, (ప్రభాతవార్త)



నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నందు ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా సేవ ఆధ్వర్యంలో గురువారం అభయాంజనేయ స్వామి మాల భక్తులు 1700 చేరుకున్నారు. ఆలయ చైర్మన్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా అయ్యప్ప దేవాలయం భక్తులకు అనేక సేవలో ఉండగా అభయాంజనేయ స్వామి దేవాలయం ఆరు సంవత్సరాలుగా భక్తుల సేవలో ఉంటూ నర్సంపేట డివిజన్‌లో నర్సంపేట, ఖానాపురం, నల్లబెల్లి, దుగ్గొండి, చెన్నారావుపేట, గూడూరు,నెక్కొండ మండలాలలో గ్రామాలు తండాలలో భక్తులు అధిక సంఖ్యలో మలధరించి గురుస్వాముల సూచన మేరకు అర్థమాల ధరించిన భక్తులందరూ మాల నియమ నిబంధనలు పాటిస్తూ అయ్యప్ప దేవాలయం నందు అన్ని సౌకర్యాలను వినియోగిస్తూ ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## ధాన్యాన్ని కాపాడుకునేందుకు పరదాలు అందివ్వాలి

చెన్నారావుపేట,మే 1, (ప్రభాతవార్త)



వరి ధాన్యాన్ని కాపాడుకునేందుకు ప్రభుత్వం పరదాల పంపిణీ చేపట్టాలని మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామ రైతులు అన్నారు. గురువారం వచ్చిన అకాల వర్షాలతో కల్లాల్లో ఉన్న వరి ధాన్యం తడిచిపోయింది. ఈ ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడ్డారు. ఆరు గాలం కష్టపడి పండించిన ధాన్యం అమ్మే సమయంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని వారు అన్నారు. కావున రైతుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కావాల్సిన పరదాల పంపిణీ చేయాలని రైతులు దారావత్ రమేష్, జాటోతు సేవ్య, బాదావత్ లచ్చిరామ్, దారావత్ సురేష్, కొండవీటి ప్రదీప్‌కుమార్, రెడ్డిమాస్ కిషోర్, భూక్య బాలు, జాటోతు సమ్మయ్య, పంతులు, నవీన్, దస్రు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

దుగ్గొండి, మే 1, (ప్రభాతవార్త)

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం జరిగింది. గ్రామస్తులు, మృతుడి తండ్రి లంకేశ్వరపు సారయ్య పోలీసుల ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన అంకేశ్వరపు చంద్రమౌళి హన్మకొండ కార్యాలయంలో జూనియక్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్నారన్నారు. చంద్రమౌళి ఈ నెల 29న తన స్వగ్రామమైన దేశాయిపల్లికి వచ్చి సాయంత్రం మామిడికాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అపస్మారకస్థితికి వెళ్లాడన్నారు. వెంటనే 108 వాహనం ద్వారా దుగ్గొండి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందాడన్నారు. మృతుడి భార్య కుటుంబ సభ్యులు ఉన్నారన్నారు. స్థానిక పోలీసులు శవపంచనామ జరిపి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



*రేగొండ మే 1 ప్రభాతవార్త :*

ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలోనే వరి ధాన్యాన్ని విక్రయించాలని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని భాగిర్థిపేట, దుంపిళ్లపల్లి, గూడెపల్లి, కాకర్లపల్లి, పొనగండ్ల, పోచంపల్లి, రంగయ్యపల్లి, రేపాకపల్లి, రేపాక, కనిపర్తి, రాయపల్లి, చెన్నాపూర్, చిన్నకోడెపాక, రాజక్కపల్లి, కొత్తపల్లిగోరి, సుల్తాన్పూర్, తిరుమలగిరి, గ్రామాలల్లో పీఏసీఎస్, ఐకేపీ, ఓడిసిఎంఎస్, సొసైటీ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. అనంతరం చిన్నకోడెపాక గ్రామంలో నిర్వహించిన ప్రపంచ కార్మిక దినోత్సవం(మే డే)లో పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం కార్మికులనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలిఅకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు చేపట్టేందుకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ మేరకు చెన్నాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ.... డిఆర్డీఏ, సహకార శాఖల అధికారులు కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్లు, మాయిచర్స్, టార్పాలిన్లు, గన్నీలు, వేయింగ్ యంత్రాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఎలాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులకు తక్షణ సహాయ సహకారాలు అవసరమని యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాతావరణ శాఖ నుండి వచ్చే సూచనలు, సలహాలు యాప్ ద్వారా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేయాలని, తద్వారా రైతులు ముందస్తు చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పంటల నష్ట వివరాలను వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, ఇండ్ల నష్టం అంచనాలను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిహారం కొరకు సిఫారసు చేసేందుకు నివేదికలు అందచేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రతీ మండలంలో నష్టపోయిన కుటుంబాల వివరాలు, పంట నష్టం వివరాలను సమగ్రంగా పంపించాలని సూచించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. అంతకుముందు ఎమ్మెల్యే వివిధ శాఖల అధికారులతో కలిసి రామన్నగూడెం క్రాస్ రోడ్డు లో అకాల వర్షాలతో దెబ్బతిన్న అరటి తోటను పరిశీలించారు. అనంతరం గూడేపల్లి, తిరుమలగిరి గ్రామాలల్లో ఈదురుగాలులతో ఇంటి పైకప్పు దెబ్బతినగా, ఆ ఇంటిని ఎమ్మెల్యే పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించి ఇవ్వాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, గోరుకొత్తపల్లి తహసిల్దార్ వీరభద్రం, ఎంపీడీవోలు వెంకటేశ్వరరావు, రాంప్రసాద్, ఏఈవోలు పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పాకాయల నరసయ్య ఎన్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ సంపత్ రావు, నాయకులు పుల్లూరి బాబురావు, పున్నం రవి, బొజ్జం రవి, పట్టెం శంకర్, కొలెపాక సాంబయ్య, మేకల బిక్షపతి, నాంసాని రాంబాబు, క్యాతం సదయ్య, గుల్ల తిరుపతి, రూపురెడ్డి భగవాన్ రెడ్డి, ముడతనపల్లి శంకరయ్య, తోట రఘు, బుద్ధ రవి, కౌడగాని తిరుపతి, దేవేందర్, ఆవుల మహేందర్, జోరు సుదర్శన్, విజేందర్, రమణారెడ్డి, వెంకటస్వామి, శ్రీను, సబ్బిడి సురేందర్ రెడ్డి, గొండే సురేష్, బండి మల్లయ్య, నీరటి భద్రయ్య, బోయిన వినోద్, బాబు, రమేష్, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాలు కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో అరటి తోట దగ్ధం

## రూ 3 లక్షల ఆస్తి నష్టం

*చిట్యాల, మే 1 ప్రభాతవార్త:*

ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన కౌలు రైతు గాజ సురేష్ ఎకరం నర అరటి తోట దగ్ధమైన సంఘటన గురువారం సాయంత్రం జరిగింది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన వేల్పుల రజిత ఎకరం నర వ్యవసాయ భూమిలో గాజ సురేష్ అనే కౌలు రైతు అరటి తోటను నాటారు. పంట చేతికి అందే సమయంలో ప్రమాదవశాత్తు



అగ్నిప్రమాదం సంబంధించి అరటి తోట పూర్తిగా కాలిపోయింది. ఈ సంఘటనలో సుమారు రూ 3 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత రైతు సురేష్ విలపిస్తూ చెప్పారు. ప్రభుత్వం తన పరిస్థితిని గమనించి ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని రైతు సురేష్ వేడుకుంటున్నాడు .

# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ

*భూపాలపల్లి, మే 01, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి పట్టణ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో వహల్గామ్ లో ఉగ్రవాదులు దాడిలో చనిపోయిన భారతీయులకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సొత్తుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ వహల్గంలో టూరిస్ట్ లను టార్గెట్ చేసి భారతీయులపై విచక్షణ రహితంగా కాల్చి చంపిన ఉగ్రవాద సంస్థలను మట్టుబెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శాంతియుతంగా ఉన్న భారతదేశంపై ఉగ్రవాదులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. స్థానిక కొమురయ్య భవన్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి పాకిస్తాన్, ఉగ్రవాద




సంస్థలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆర్మీ రిక్రూట్మెంట్ నిర్వహించక మూడు సంవత్సరాలు గడుస్తుందని ఇప్పటికైనా ఆర్మీ బలగాలను పెంచాలని కోరారు. టూరిస్ట్ ప్రాంతాల్లో సెక్యూరిటీన్ని పెంచాలని కోరారు. మరోసారి ఉగ్రవాదులు దాడి చేయకుండా ప్రభుత్వం రక్షణ బలగాలతో చర్యలు చేపట్టాలని కోరారు. దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షి ంచాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అగ్నివీర్ లాంటి రిక్రూట్మెంట్ కాకుండా పాత పద్ధతిలోనే ఆర్మీ లోకి యువకులను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు క్యాథరాజు సతీష్, నేరెళ్ల జోసెఫ్, జోగేష్, దొంతర అజయ్, మేడి శేఖర్, గోనల తిరుపతి, పీక రవికాంత్, యాకుబ్ పాషా, శ్రీనివాస్, ఐలి శరత్, మంచినీళ్ల వైకుంతం, రాజేందర్, పసునూటి మహేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# కులగణన కాంగ్రెస్ విజయమే

## డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాశ్ రెడ్డి

*టేకుమట్ల మే 01 ప్రభాతవార్త:*



టేకుమట్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాశ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా కులగననను చేపడతామని బిజెపి తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందని డిసిసి అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన నిర్వహించి బీసీలకు రాష్ట్రంలో 42!! బీసీలకు అన్ని రంగాలలో అవకాశం కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన దమ్మున్న ప్రభుత్వం తెలంగాణ ప్రజా ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపట్టి చారిత్రాత్మక నిర్ణయాలతో భారతదేశానికి ఒక రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిసీ లకు జరుగుతున్న అన్యాయాలను గుర్తించి ప్రజా ప్రభుత్వం చేసిన కులగననను చేసిన విధంగానే ఈరోజు భారతదేశమంతా కులగణనలను చేపడతామని బిజెపి చెప్పడం కాంగ్రెస్ విజయమని అది రాహుల్ గాంధీ గొప్ప ఆలోచన అని. ఈ గౌరవం ప్రజా ప్రభుత్వానికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని ప్రకాష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, మండల ఉపాధ్యక్షుడు మాదం కొమురయ్య, జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్. తోట గట్టయ్య, దొంతుల శ్రీనివాస్, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్ , వంగ నరేష్ నాయకులు పంజాల రవి, తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో ఘనంగా మేడే ఉత్సవాలు

*టేకుమట్ల మే 01ప్రభాతవార్త:*

టేకుమట్ల మండల కేంద్రంతో పాటు రాఘవ రెడ్డి పేట, ఏం పేడు, వేల్లంపల్లి గ్రామాలలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణలు చేసి అనంతరం సిపిఐ ఎంఎల్ లేబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ మాట్లాడుతూ. దేశంలో కార్మిక వర్గం మెరుగైన సౌకర్యాల కోసం పని దినాల, గంటల తగ్గింపు కోసం కార్మిక వర్గం పోరాటాలు చేస్తుంటే మరోపక్క మోడీ ప్రభుత్వం కార్పోరేట్ పెట్టుబడుదారులకు ఊడిగం చేస్తూ కార్మిక చట్టాలకు నిర్వీరియం చేస్తూ కార్మిక హక్కులను హరించి చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ విధానాన్ని పెంచి పోషిస్తూ, కనీస వేతనాలను అమలు చేయకుండా, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయకుండా, కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. కార్మికునికి కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణ, రాఘవ రెడ్డి పేట కార్మిక శాఖ గ్రామ అధ్యక్షులు జీడి మహేందర్, సంఘ నాయకులు జీడి ప్రశాంత్, దూడపాక రమేష్, కొండ్ర లింగయ్య, దుడపాక నరేష్, మాజీ సర్పంచ్ చదువు మధుర మహేందర్ రెడ్డి, చిలుక మల్లయ్య, బోనగిరి తిరుపతి, గొల్లపెల్లి కొమురయ్య, టేకుమట్ల మండల నాయకులు రాం కుమార్ స్వామి, మచ్చ ప్రభాకర్, మారపల్లి రాజ కొమురయ్య, కొమురయ్య, సీనియర్ నాయకులు కట్ల లక్ష్మయ్య, టేకుమట్ల మాజీ సర్పంచ్ నిమ్మల స్వామి, నాయకులు కసర వేణి కుమారు తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రకోటగా మారిన మానుకోట

## -ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలో మేడే దినోత్స వాన్ని పురస్కరించుకొని గురువారం ఆయా ప్రాంతాల్లో జెండాలు ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. 139వ మే డేను పురస్కరించుకొని సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక సిపియం కార్యాలయం నుండి తహశీల్దారు సెంటర్ వరకు భారి ర్యాలీ నిర్వహించారు. లేబర్‌కోడ్‌ల రద్దుకై ఈ నెల 20న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కోటంరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారం, సిఐటియు పట్టణ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్నల అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు శ్రమకు తగిన




ఫలితం రావాలని 139సంవత్సరాల క్రితం చికాగో నగరంలో చేసిన పోరాటంలో రక్తం చిందించగా వేలాదిమంది అమరులైన క్రమంలో ఎర్రజెండా ఆవిర్భవించి మేడే ఉత్సవాలు ప్రారంభమైయ్యాయన్నారు. అణగారిన వర్గాలు తమ శ్రమ ద్వారా సంపదను ఉత్పత్తి చేసి సమాజం యొక్క అవసరాలు తీరుస్తున్నారన్నారు. పేదలు, కార్మికులు తాము సృష్టించిన సంపదపై తమకే హక్కులు లేకుండా పోతుందన్నారు. అనేక పోరాటాల ఫలితంగా సాదించుకున్న హక్కులను మోదీ ప్రభుత్వం కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల క్రితం దేశ ప్రధానిగా ఎన్నికై మోడి మతోన్మాదంతో కులాల మద్య చిచ్చుపెడుతున్నారని ఆరోపించారు. మోదీ రైతులకు వ్యతిరేకంగా నల్లచట్టాలను తీసుకొచ్చి కార్మికుల హక్కలను కాలరాస్తున్నారన్నారు. మొదటగా సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అరుణపతాకాన్ని ఎగురవేశారు. పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో 30సెంటర్లలో, సిఐటియు ఆధ్వర్యంలో 20సెంటర్లలో జెండాలు ఎగురవేసి కార్మికుల ఐక్యతను చాటారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సూర్నపు సోమయ్య, ఆకుల రాజు, సమ్మెట రాజమౌళి, ప్రమీల, రామ్మూర్తి, రాజు, యాకయ్య, హేమనాయక్, గునిగంటి రాజన్న, భాగ్యమ్మ, వెంకన్న, శ్రీనివాస్, రమాదేవి, వెంకన్న, లాలయ్య, సుధాకర్, విజయ, ఉపేంద్ర, రజాక్, శంకర్, కోటేశ్వరరావు, వెంకన్న, రవి, లక్ష్మణ్, జనార్ధన్, శ్రీనివాస్, ఇంద్రారెడ్డి, ముత్తయ్య, శ్రీనివాస్, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

# కార్మికుల హక్కుల సాధనకై సమరశీల పోరాటాలు కొనసాగిద్దాం

బయ్యారం,మే1,ప్రభాతవార్త:



మేడే సందర్భంగా మండలంలోని గ్రామాల్లో జెండాలు ఆవిష్కరించారు. మండల ంలోని వెంకట్రాంపురంలోని మూడు సెంటర్లలో రామచంద్ర మురళి, నందగిరి సత్యం, దిడ్డి లింగయ్యలు జేండాలు ఆవిష్కరించారు. బాలాజిపేటలో ప్రకాష్‌నగర్ ఐఎఫ్‌టియు గద్దెపై భూక్య గామా, బాలాజిపేట ఐఎఫ్‌టియు గద్దెపై ఖుషిని వెంకన్న, అమరవీరుల స్థూపంపై విడబోయిన వీరభద్రంలు జెండాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1886చికాగో కేంద్రంగా పెట్టుబడిదారి వర్గం మీద పనిగంటల తగ్గింపుపై శ్రామిక వర్గ తిరుగుబాటు సందర్భంగా ఆరుగురు కార్మికులు అమరత్వం చరిత్రలో జెండా ఎరుపెక్కిందని అన్నారు. ఖనిజ సంపదను కార్పోరేట్‌లకు కట్టబెట్టడానికి ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక ఆదివాసి గిరిజనులను మట్టుపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మికులు, కర్షకులు, మేదావులు, ప్రజాస్వామిక వాదులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాల్లో చికాగా అమరుల స్పూర్తితో ఉద్యమించాలని అన్నారు.

# ఐక్య పోరాటాలతోనే హక్కుల సాధన

మరిపెడ,మే1,ప్రభాతవార్త:




ఐక్య పోరాటాలతోనే కార్మికులు, కర్షకులు తమ హక్కులను సాదించుకోవచ్చని మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ జి.నవీన్‌రావు అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని ప్రధాన కూడలిలో సిపిఐ, సిపిఎం, సిఐటియు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో వేరువేరుగా ఏర్పాటు చేసిన 139వ మేడే వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో హక్కులు నిలబెట్టుకోవడం కోసం అదనపు సౌకర్యాల కోసం మరింత ఉధృతంగా పోరాటాలు చయడమే కార్మిక, కర్షకుల కర్తవ్యం అన్నారు. దేశంలోని కార్మికులు రానున్న కాలంలో క్లిష్టపరిస్థితులను ఎదుర్కొనబోతున్నారన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు వచ్చి కార్మిక, కర్షకుల హక్కులను కాలరాస్తున్నాయన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ లాంటి సంస్థలు అన్ని తరగతుల ప్రజల జీవిన విధానంలో జోక్యం చేసుకుంటున్నాయని ఆరోపించారు. మాజీ సర్పంచ్ రాంలాల్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అలువాల వీరయ్య, సిఐటియు దుండి వీరన్న, సిపిఐ బాలకృష్ణ, రషిద్, ఉప్పలయ్య, మధుసూదన్, మమత, రాజన్న, రాజశేఖర్, రమేష్, సంపూర్ణ, ఎల్లమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, షరీఫ్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులను సన్మానించిన ఉపాధ్యాయులు

మరిపెడ,మే1,ప్రభాతవార్త:

మండలంలోని ఎల్లంపేట జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో పదొవతరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన బి.మౌనిక, బి.బానుప్రియలను ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. మౌనిక 564/600 సాదించి మండలస్థాయిలో ద్వితీయస్థానంలో నిలువగా బానుప్రియ 562/600 మార్కులు సాదించి తృతీయస్థానంలో నిలిచింది. పాఠశాలలో చదువుతున్న 45మంది విద్యార్థులకు గాను 45మంది ఉత్తీర్ణులు కాగా 500మార్కులకు పైగా 26మంది విద్యార్థులు, 450కి పైగా 15మంది విద్యార్థులు మార్కులు సాదించారు. ముగ్గురు 400మార్కులు సాదించారు. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.భాస్కరరావు, జెవివి స్టేట్ కల్చరల్ సెక్రటరీ లింగంపల్లి దయానంద్, ఉపాధ్యాయులు వీరేందర్, నవీన్, ప్రసాద్, మల్లన్నలు అభినందించారు.



# సిఐటియు పోరాట ఫలితమే అంగన్వాడిలకు వేసవి సెలవులు

మరిపెడ,మే1,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు మే నెలంతా సెలవులు ప్రకటించడం సిఐటియు పోరాట ఫలితమే అని సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న అన్నారు. గురువారం స్థానిక విశ్రాంతి భవన్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఐసిడిఎస్ డైరెక్టర్ కార్యాలయంలో డైరెక్టర్ కాంతివెస్లీతో సిఐటియు యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సునిత, ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు సమ్మక్కలు చర్చలు జరిపి మే నెలంతా సెలవు ప్రకటించే విధంగా కృషిచేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మే నెలంతా సెలువులు ప్రకటించాలని మార్చి 4న ప్రజావాణి ముట్టడి, మార్చి 17,18న 48గంటల ధర్నా, ఏప్రిల్ 24న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల ముట్టడి, ఏప్రిల్ 29న ములుగులో మంత్రి కార్యాలయం ఎదుట ధర్నా తదితర పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు నిర్ణయం ప్రకటించిందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, ప్రధాన కార్యదర్శి ధార స్నేహబిందు, మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు, హెల్పర్‌లు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా మాజీఎమ్మెల్యే హరిప్రియానాయక్ జన్మదిన వేడుకలు

గార్ల, మే1 ప్రభాతవార్త:



మండలంలో మండల బిఆర్‌ఎస్ పార్టి ఆద్వర్యంలో ఇల్లందు నియోజకవర్గ మాజి శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియా హరిఇసంగ్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజి ఎమ్మెల్యే హరిప్రియ హరిసింగ్ నాయక్ జన్మదినం సందర్భంగా మండలంలో గురువారం మండల నాయకుల ఆద్వర్యంలో జన్మదిన కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపి, స్వీట్లు పంచిపెట్టారు. భవిష్యత్‌లో ఆయురాఆరోగ్యాలతో ఎన్నో ఉన్నత పదవులు అలంకరించి ప్రజాసేవచేస్తు ప్రజల హృదయాల్లో స్థిరంగా నిలిచిపోవాలని ఈసందర్బంగా నాయకులు కోరుకున్నారు. ఈకార్యక్రమంలో మాజి సర్పంచులు భూక్య మోతిలాల్, ధరావత్ సక్రు, బాలునాయక్, రత్నావత్ శంకర్, బాణోత్ శ్రీనునాయక్, మండల నాయకులు బుడిగ మురళి, హరిలాల్ నాయక్, లక్ష్మారెడ్డి, బూర్ల కొండల్‌రావు, తదితరులున్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణి

## -ఎమ్మెల్యే మురళినాయక్

మహబూబాబాద్ అగ్రికల్చర్,మే1,ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్న మహబూబాబాద్, కేసముద్రం, గూడూరు, నెల్లికుదురు, ఇనుగుర్తి మండలాల లబ్ధిదారులకు గురువారం ఎమ్మెల్యే మురళినాయక్ తన క్యాంపు కార్యాలయంలో 165మంది లబ్ధిదారులకు సుమారు 44,82,500/- రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషిచేస్తూ అర్హులైన పేదలకు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో న్యాయం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని 5లక్షల నుండి 10లక్షలకు పెంచామన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామిని నెరవేరుస్తున్నామన్నారు. పేదల సంక్షేమం కోసం చేస్తున్న పథకాలకు రాజకీయాలకు అతీతగా మద్ధతు పలకాలని కోరారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదని విమర్శించారు. నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా టోల్ ఫ్రి నెంబర్ 8328473007 నెంబర్‌కు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# టిఎస్ సిపిఎస్‌ఈయు ఆధ్వర్యంలో అమరులకు నివాళి

మహబూబాబాద్ టౌన్,మే1,ప్రభాతవార్త:




ఇటీవల కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన అమరులకు టిఎస్ సిపిఎస్‌ఈయు రాష్ట్ర అధ్యక్షుడు స్థిత ప్రజ్ఞ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం స్థానిక కోర్టు సెంటర్‌లో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి షేక్ ముబీన్ అహ్మద్ మాట్లాడుతూ దాడులకు పాల్పడ్డవారిపై కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సరిహద్దుల్లో పనిచేసే సైన్యం, అన్నిరంగాల వారికి పాతపెన్షన్ విధానం అమలు చేసి కేంద్రప్రభుత్వం భారత సైన్యాన్ని ఆదుకోవాలన్నారు. భారతదేశ ప్రతి పౌరుడు దేశానికి యూనిఫాం లేని సిపాయిలను కొనియాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు లక్ష్మికాంత్, వీరన్న, రవీందర్, సింగు రమేష్, సుధాకర్, రమేష్ పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

*తొర్రూర్,మే 01,ప్రభాతవార్త*

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనుగోటి సోమేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు ధరావత్ రాజేష్ నాయక్ లు అన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆదేశాల మేరకు గురువారం పట్టణ కేంద్రంలో మేడే వేడుకలను కాంగ్రెస్ అనుబంధ విభాగం ఐఎన్టియూసి ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి గాంధీ సెంటర్ల రిక్షా కార్మికుడు స్వామి చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ చెమట చుక్కలను రాల్చి జీవనం కొనసాగిస్తూ పరోక్షంగా సమాజ



అభివృద్ధిలో భాగస్వాములౌతున్న ప్రతి ఒక్క కష్టజీవికి రుణపడి ఉందని తెలిపారు. కార్మిక కర్షక సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రతి సంవత్సరం మేడే రోజున కార్మికులను సత్కరించుకోవడం గర్వకారణమని పేర్కొంటూ కార్మికులు లేని ప్రపంచాన్ని ఊహించలేమని దేశానికి కార్మికులే వెన్నుదన్ను అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అర్బన్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, నాయకులు మేకల కుమార్, కందాడి అచ్చిరెడ్డి, వెంకటాచారి, గంజి విజయపాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మంగళపల్లి రామచంద్రయ్య, జినుగ సురేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, చెవిటి సధాకర్, ప్రవీణ్ యాదవ్ , భిక్షం గౌడ్, దొంగరి రేవతి శంకర్, దేవేందర్ రెడ్డి, జలీల్, మహిళ అధ్యక్షురాలు పింగిలి ఉష, ప్రశాంతి, మహేశ్వరి పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఘనంగా మేడే ఉత్సవాలు

*నెల్లికుదురు,మే 1, ప్రభాతవార్త*



మండల కేంద్రంతోపాటు మండలంలోని నైనాల, బ్రాహ్మణకొత్తపల్లి, మునిగలవీడు, కాచికల్ గ్రామాలతోపాటు పలు గ్రామాల్లో కార్మీక దినోత్సవం మేడేను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో, నైనాలలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే కార్యక్రమానికి పలువురు అయా పార్టీల నాయకులు పాల్గొని జెండాను ఆవిష్కరించారు .నెల్లికుదురులో పెరుమాండ్ల బాబుగౌడ్, పుల్లయ్య, బాణాల యాకయ్య, తోట నర్సయ్య, బొల్లం ఎల్లయ్య, వీరలక్ష్మి, ఐలేష్, వెంకటలక్ష్మి, తోట యాకయ్యతోపాటు పలువురు పాల్గొనగా, నైనాలలో సిపిఎం నాయకులు పెరుమాండ్ల తిలక్‌బాబు ,గ్రామ కార్యదర్శి బాణాల యాకయ్య, తోట నర్సయ్య ,శ్రీనివాస్, బత్తిని వెంకన్న, రామరాజు సమ్మయ్య, పుల్లయ్య, ఆవుల సాయిమల్లు ,ఐలయ్య, పెఉమాండ్ల బాబుగౌడ్, చిర్ర సత్యనారాయణ, యాసం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చిన్నగూడూరులో మేడే వేడుకలు

*చిన్నగూడూరు,మే1,ప్రభాతవార్త*



కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలకేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్మిక, కర్షకులు ఐకమత్యంగా ఉండాలని తద్వారా హక్కులు సాదించుకోవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు షేక్ రహింపాషా, వీరప్పయ్య, మోహన్, రాజు, వీజేందర్, యాకన్న, యాకుబ్‌పాషా, శ్రీను, వెంకన్న, ఇస్మాయిల్, అభిషేక్, రమేష్, అంజయ్య తదితరులు పాల్గొనగా, మండలకేంద్రంలో అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకుల ఎడ్ల మల్లన్న అధ్యక్షతన భవన నిర్మాణ కార్మికులు, మిల్లు డ్రైవర్లు, ట్రాక్టర్ యూనియన్, హమాలీ యూనియన్‌ల ఆధ్వర్యంలో మేడే దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐఎఫ్‌టియు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం.ఎల్)తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న, ఐఎఫ్‌టియు డివిజన్ కార్యదర్శి ఎస్.కె సాజన్‌లు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ప్రభుత్వం మీద రాజీలేని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో కార్మికులకు ఎలాంటి భద్రత, రక్షణ, సరైన వసతి లేకుండా పనిచేస్తున్నారన్నారు. హామాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నాయకులు బిస సుధాకర్, నర్సయ్య, వీరప్పయ్య, రాజు, చిన్న యాకన్న, పెద్ద యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

*దంతాలపల్లి మే 01 ప్రభాత వార్త*

మండల కేంద్రంతో పాటు కుమ్మరి కుంట్ల గ్రామంలో గురువారం వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుమ్మరికుంట్ల గ్రామంలోని ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో ఎర్ర జెండాను ఆవిష్కరించి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. కార్మికులు ఐక్యంగా ఉన్నప్పుడే పోరాటాలతో తమ సమస్యలను పరిష్కరించుకోగలుగుతారని తెలియజేశారు. అదేవిధంగా భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హమాలీ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు తేలిక బిక్షం, ఏరుకొండ ఉప్పలయ్య, ఏర్కొండ యాకయ్య, ఏర్కొండ రమేష్, వల్లపు రవి, ఏరుకొండ ప్రవీణ్, బత్తిని సుధాకర్, ఏరుకొండ నాగయ్య, ఏరుకొండ కొమురయ్య, నరేష్ , శ్రీను, కార్మికులు పాల్గొన్నారు.



## ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

### ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్

*ఇనుగుర్తి ప్రభాతవార్త మే 1*



ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇనుగుర్తి గ్రామానికి తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదని దుయ్యబట్టారు మండల కేంద్రంలోని హరిజన కాలనీలో 60 లక్షల రూపాయలతో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామాన ఊరుకు దూరంగా గిరిజన కాలనీలలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని చిన్న చూపు చూస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క గ్రహించి ఎస్సీ సబ్ ప్లాన్ నుంచి 60 లక్షల రూపాయిలు తో 12 సిసి రోడ్లను కేవలం మండలం కేంద్రంలోని హరిజన కాలనీకే కేటాయించామని గత ఎలక్షన్ ప్రచారంపై నేను ఇక్కడ తిరిగినప్పుడు కూలిపోయిన ఇండ్లే దర్శనమిచ్చాయని అవి చూసి చాలా బాధపడ్డాను అని నేను అధికారంలోకి వస్తే మీకు ఇండ్లు ఇస్తానని హామీ ఇచ్చానని ఆ హామీని నిలబెట్టుకుంటానని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, తాహసిల్దార్ కే రవీందర్, ఎంపీడీవో హరిప్రసాద్, జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్, చిన్నాల కట్టయ్య, మాజీ ఎంపిటిసి కదిర జగన్, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి సతీష్, రావుల మల్లేశం, మామిడి జనార్ధన్, కామినేని సురేష్, భానోత్ సూర్య నాయక్, వల్లముల మురళి, దేవులపల్లి వెంకన్న, కొట్టం చరణ్ గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు

## రెపరెపలాడిన కార్మిక జెండా

*నర్సింహులపేట, మే 1ప్రభాతవార్త*



మండలంలో కార్మిక దినోత్సవ సందర్భంగా మండలంలోని నర్సింహులపేట రామన్నగూడెం పెద్దన్నగారం పడమటి గూడెం గ్రామాలలో సిఐటియు భవన నిర్మాణ హమాలి ఆటో యూనియన్ ట్రాక్టర్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన కార్మిక జెండాను ఎగరవేసి ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గుణగంటి మోహన్ మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు హుస్సేన్ సూరబోయిన మల్లేశం బొమ్మగాని సురేష్ ఎనగండ్ల సోమిరెడ్డి దాస రోజు రాము కోడి సంపత్ బత్తుల రమేష్ అంజాద్ రమేష్ రవి మధు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 139వ మేడే వేడుకలు

*తొర్రూరు,మే 01,ప్రభాతవార్త*



139వ మేడే వేడుకలను డివిజన్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా మేడే వేడుకలను నిర్వహించు కున్నారు. గురువారం డివిజన్ కేంద్రంలో వామ పక్ష ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం నుండి బస్టాండ్ చౌరస్తా మీదుగా స్థానిక అన్నారం కూడలీలో ఉన్న వామ పక్షాల గద్దె వద్ద ర్యాలీ నిర్వహించి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వామ పక్ష నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు ఎండి యాకూబ్, బొల్లం అశోక్, బందు మహేందర్‌లు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని అన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ వారి సామాజిక భద్రతను కల్పించడంలో ప్రభుత్వాలు ప్రధాన బాధ్యత తీసుకోవాలని కోరుతూ శ్రమకు తగిన గౌరవ వేతనం ఇవ్వాలని వృద్ధి లక్ష్యాలలో కార్మికుల పాత్ర ఎనలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వామ పక్ష నాయకులు, కార్యకర్తలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**టిఆర్ వికెఎస్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు :** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ సంఘం జిల్లా రీజినల్ అధ్యక్షుడు మోడం వెంకన్న ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ కార్మికులకు అన్ని విధాలుగా సంఘం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలుముల శ్రీనివాస్, బండెల శ్రీనివాస్, విద్యుత్ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

*చిన్నగూడూరు,మే1,ప్రభాతవార్త*

మండలంలోని గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన ఒంటెల మంగారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మంగారెడ్డి కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించాడు. అనంతరం గ్రామంలోని ఒంటెల కిరణ్ గత కొద్ది సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై మంచానికి పరిమితమై దీనస్థితిలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించారు. వారి స్థితిగతులను తెలుసుకొని విషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం తరుపున సాయం అందేవిదంగా కృషిచేస్తామన్నారు. ఆయన వెంట సోమిరెడ్డి, శ్రావణ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, ప్రవీణ్, ఐలయ్య, నర్సయ్య, వెంకన్న తదితరులు ఉన్నారు.

# కులగణన చేస్తామన్న కేంద్ర నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## -ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ

*ఎడ్యుకేషన్ కేయూ, మే 1 ప్రభాతవార్త :*

స్వాతంత్రం వచ్చి 75ఏండ్లు దాటినా భారతదేశంలో మెజార్టీ ప్రజలైన బి.సి కుల జనగణన లేదని, తరతరాలుగా ఉత్పత్తి, శ్రమలో ఎన్నో త్యాగాలు చేసిన బి.సి సమాజాన్ని గుర్తించి బి.సి కులగణను చేస్తామని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ స్వాగతిస్తూ ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు. హనుమకొండ జిల్లా కేంద్రం కాకతీయ విశ్వవిద్యాలయం ఎస్డిఎల్సి, పూలే ప్రాంగణంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 95సంవత్సరాల క్రితం బ్రిటిష్ ప్రభుత్వం చేసిన కులగణన తర్వాత నేటికి బి.సి జనాభా లెక్కలు చేయలేదని, కుల జనగణన కోసం బి.సి సంఘాలు చేసిన వీరోచిత పోరాటాలు, ప్రతిపక్షాల డిమాండ్‌ను గౌరవించి మోడీ ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందని అన్నారు. బి.సి ల సమస్యను, సామాజిక న్యాయన్ని గత నాలుగు సంవత్సరాల నుండి ఒకప్రధాన అంశంగా, నినాదంగా



తీసుకొని దేశమంతా తిరిగి ప్రజల డిమాండ్ గా ప్రస్తావించి ప్రభుత్వం మీద తీవ్ర ఒత్తిడి చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారని అన్నారు. ఈ అంశాన్ని ప్రకటనలతో కాలయాపన చేయకుండా నియమిత కాలములో కులగణన చట్ట సవరణ చేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల ముందు బీసీ మేనిఫెస్టో ద్వారా రాహుల్ గాంధీ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కూడా చట్టసభలలో, నామినేటెడ్ పదవులలో, ఆర్థిక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలకులు కేవలం కులగణన చేసి సమన్యాయం జరిగిందని భావించడంతో సరిపోదని అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ సంఘాని మల్లేశ్వర్, డాక్టర్ నల్లని శ్రీనివాసు, డాక్టర్ కొట్టే భాస్కర్, డాక్టర్ మంద వీరస్వామి పాల్గొన్నారు

## హక్కుల కోసం పోరాడాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 1 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద మేడే సంద ర్భంగా సిఐటియు ఆధ్వర్య ంలో 139వ మేడే ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన అ ఖిలభారత యూనివర్సిటీ ఎంప్లాయిస్ ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్ల శ్రీనివాస్, అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోధ్ మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనిదినం కొరకు మొదలైన కార్మికుల పోరాటం ప్రపంచం మొత్తానికి పాకి 1886 లో ఎంతో మంది కార్మికుల త్యాగాలఫలితంగా విజయం సాధించ్చిది మన దేశములో కేంద్ర ప్రభుత్వం నాలుగు నల్ల కార్మిక చట్టాలను తీసుకోచ్చి కార్మికుల జీవితాలతో అట లాడుతుంది లేబర్ కోడ్‌ను నల్ల చట్టాలను తక్షణమే రద్దు చెయ్యాలని ప్రపంచ కార్మికులంతా ఏకం కావాలని పోరాడి హక్కులను సాధించు కోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మేడే జెండాను డాక్టర్ పుల్ల శ్రీనివాస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఉద్యోగస్తులు రామ్ చందర్, రవి, చిరంజీవి, రాజు, సలీం, శోభన్, నందయ్య, రణధీర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పార్ట్ టైం అధ్యాపకుల సమ్మె విరమణ

*ఎడ్యుకేషన్ కేయూ, మే 1 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకులు గత పది రోజులుగా కేయు పరిపాలన భవనం ముందు సమ్మె చేస్తున్నారు. ఈ సందర్భంగా పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ వై.రాంబాబు మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకులు సమస్యలు పరిష్కరించాలని రకరకాల నిరస నలు వినతి పత్రాలు ప్రభు త్వానికి



అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 927 మంది పార్ట్ టైం అధ్యాపకుల కు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. తాత్కాలిక సమ్మె విరమణ కార్యక్రమానికి కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి రామచంద్రం విచ్చేసి మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ప్రభుత్వం కూడా మీ సమస్యలను సానుకూలంగా పరిష్కరించడానికి కృషి చేస్తుందన్న హామీ మేరకు సమ్మెను వాయిదా వేయాలని కోరారు. పార్ట్ టైం అధ్యాపకులు మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి మీరు కూడా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆచార్య వాసుదేవ రెడ్డి టీచింగ్ అసిస్టెంట్ ప్రణయ్, డాక్టర్ దేవోజి నాయక్, డాక్టర్ నరేందర్ నాయక్, డాక్టర్ వినోద, డాక్టర్ భాగ్యమ్మ, డాక్టర్ సద్గుణ, డాక్టర్ యశోద, డాక్టర్ విజయ, డాక్టర్ మాధవి, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ మోహన్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ బిక్షపతి, డాక్టర్ నాగరాజు, డాక్టర్ రవీందర్, డాక్టర్ కుమార్ శంకర్, డాక్టర్ సాహితీ, డాక్టర్ ఫణీంద్ర, డాక్టర్ సురేష్, డాక్టర్ రమేష్, డాక్టర్ జాస్మిన్, దాదాపు వంద మంది పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొన్నారు.

## కుల గణన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

*ఎడ్యుకేషన్ కేయూ, మే 1 ప్రభాతవార్త :*



భారత ప్రభుత్వం జన గణనలో భాగంగా కులగణన చేపట్టాలనే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు తెలియజేశారు. 2026 లో చేపట్టే జనాభా లెక్కల సేకరణలో భాగంగా కుల గణన కూడా చేపట్టాలని భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదని శేషు అభిప్రాయపడినారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత 1951 నుండి ఇప్పటివరకు ఏడు పర్యాయాలు జనాభా లెక్కల సేకరణ చేస్తే ఒక్కసారి కూడా కులగణన చేపట్టకపోవడం వలన దేశంలో మెజారిటీ ప్రజలైన బలహీన వర్గాలకు అన్యాయం జరిగిందని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ కుల గణన వలన దేశంలో వివిధ కులాల ఆర్థిక సామాజిక రాజకీయ విద్య ఉద్యోగాలలో వెనుకబాటుతనాన్ని వారి స్థాయిలను తెలుసుకోవడం ద్వారా ప్రభుత్వం తన విధానాల రూపకల్పన రిజర్వేషన్లను మరింత హేతుబద్ధంగా అమలు చేయడం బడ్జెట్ కేటాయింపులు, సంక్షేమ పథకాలను రూపొందించుకునే అవకాశం ఏర్పడుతుంది. కుల గణన ద్వారా దేశంలో సామాజిక న్యాయ సాధనకి తొలి అడుగు పడిందని అభిప్రాయబడినారు దేశంలో జాతి ఆధారిత కులగణన చేపట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేసిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కుల గణన చేయాలని నిర్ణయం తీసుకున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మెస్‌బిల్లు నుంచి మినహాయింపు ఇవ్వాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 1 ప్రభాతవార్త :*

కామన్ మెస్‌లో భోజనం చేయని వారికి మెస్ బిల్లు నుంచి మినహాయింపు ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. గురువారం కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవన్‌లో భోజనం చేయని విద్యార్థులకు సెలవుల్లో మెస్ బిల్లును మినహాయించాలని కోరుతూ రిజిస్టర్ ప్రొఫెసర్ వి.రామచంద్రంకు వినతిపత్రం అందజేశారు. కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్‌లో మొదటి సంవత్సరం విద్యార్థులకు సెలవులు ప్రకటించిన సందర్భంగా, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సెలవుల్లో ఇంటికి వెళ్లినప్పటికీ, కామన్ మెస్ కొంతమంది విద్యార్థులకు మీ సౌకర్యం కల్పించి, అదే మెస్ బిల్లును అందరి విద్యార్థుల మీద వేయకూడదని, భోజనం చేసిన వారి నుంచే మెస్ బిల్లులు వసూలు చేయాలని, చేయనివారి మీద భారం వేయకూడదని, గత సంవత్సరం వేసవిలో ఇదే పరిస్థితి కొనసాగిందని, దాంతో విద్యార్థులు బిల్లుల భారంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు మళ్లీ అదే పరిస్థితి కనబడుతుందని, కామన్‌మెస్ లో భోజనం చేసిన వారికే మెస్ బిల్లు వేయాలని మిగతా వారిని మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాగర్, సాయి గణేష్, యం.శ్రీ సాయి, ఎన్. ప్రవీణ్, ధనరాజ్, ఎస్.గణేష్, పి. యుగేందర్, వినయ్, కార్తీక్, లు పాల్గొన్నారు.




## అరుణ పతాకాల రెపరెపలు

*గూడూరు, మే 1, ప్రభాతవార్త*



గూడూరు మండలంలో గురువారం కార్మిక దినోత్సవ వేడుకలను (మేడే) ఘనంగా జరుపుకున్నారు. వివిధ కార్మిక సంఘాలు, ట్రేడ్ యూనియన్ల శాఖలు, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ సందర్భంగా అరుణ పతాకాలను ఎగురవేసారు. సిఐటియు, టియుసిఐ, ఎఐటియుసి శాఖల ఆధ్వర్యంలో పలు చోట్ల కార్మికులు, అదేవిధంగా ఉపాధిహామీ కూలీలు తాము పని చేస్తున్న ప్రదేశాల్లో, తాపీ కార్మికులు, హమాలీ కార్మికులు, ఎంసిపిఐయు పార్టీ శ్రేణులు మేడే సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించి అరుణ పతకాలను ఎగురవేసారు. ఈ కార్యక్రమాల్లో ఆయా సంఘాలు, పార్టీల నాయకులు పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల అడ్మిషన్ల బాట

*గూడూరు, మే 1, ప్రభాతవార్త*

గూడూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు అడ్మిషన్ల బాట పట్టారు. ఏప్రిల్ 30న ఎస్ఎస్‌సి ఫలితాలు విడుదల కావడం, మండలంలో ఉత్తీర్ణతాశాతం అత్యధికంగా ఉండడంతో తమ కళాశాలలో అడ్మిషన్లు తీసుకోవాలని కోరుతూ ప్రిన్సిపాల్ పరుశురాములు, పలువురు అధ్యాపకులు విద్యార్థుల వద్దకు వెళుతున్నారు. గూడూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తున్న వీరు విద్యార్థుల ఇళ్లకు వెళుతూ వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారిని ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం చంద్రుగూడెం, లైన్‌తండా, బందాలగడ్డతండా గ్రామాల్లో వీరు పర్యటించారు. ప్రభుత్వ కళాశాలలో ఈ సంవత్సరం సాధించిన ఫలితాల గురించి వివరించడంతో పాటు అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ వారిని ఆకట్టుకునే ప్రయత్నం చేసారు.

## శివాలయ ప్రాంగణంలో అంజన్న భక్తుల సందడి

*గూడూరు, మే 1, ప్రభాతవార్త*



మండలంలోని దామరవంచ శివారు లక్ష్మీతండాలో నూతనంగా నిర్మించిన వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం ఆంజనేయస్వామి దీక్షా స్వాములు సందడి చేసారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆరోజు దీక్షా స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడంతో ఆలయ ప్రాంగణంలో హనుమాన్ భజన సంకీర్తనలతో పూజలు నిర్వహించారు. వీరభద్రస్వామి, భద్రకాళి దేవతలకు కూడా ప్రత్యేక పూజలు జరిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన హనుమాన్ దీక్షా స్వాములు పాల్గొన్నారని ఆలయ పూజారి వాంకుడోతు బంగారి తెలిపారు.

## ఉరి వేసుకొని ఆత్మహత్య

*గూడూరు, మే 1, ప్రభాతవార్త*

మండలంలోని ఊట్ల గ్రామానికి చెందిన సపావట్ ధంజ్యా (48) అనే గిరిజనుడు బుధవారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో భాధపడుతున్న ధంజ్యా ఆ భాధను తట్టుకోలేక మనోవేదనకు గురై బుధవారం రాత్రి తమ ఇంటిముందు ఉన్న పాకలో ఉరి పెట్టుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కాగా మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

## లోప పోషణ పిల్లలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



ప్రతినెల అంగన్వాడి సెంటర్‌లో తీవ్ర లోప పోషణ, అతి తీవ్ర లోప పోషణ ఉన్న పిల్లలను గుర్తించి మెడికల్ అసిస్మెంట్ జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బాల్య సంరక్షణ, విద్య, ఆక్టివిటిస్, ట్రాకింగ్ ఆఫ్ లెర్నింగ్ లెవల్స్, 3-6సంవత్సరాల లోపు పిల్లలకు అభిజ్ఞాత్మక అభివృద్ధి జరిగేలా చూడాలన్నారు. తీవ్ర లోప పోషణ, అతి తీవ్ర లోప పోషణ పిల్లల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై సంబందిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి ధనమ్మ, సిడిపివోలు శిరీష, నిలోఫర్ డిసౌజా, కమలాదేవి, ఎల్లమ్మ, లక్ష్మి, కోఆర్డినేటర్ గోపికృష్ణ, శ్రావణి, మహేశ్వరి, వీరన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



ఈ నెల 4న జరుగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్-2025 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని పరీక్ష కేంద్రం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను గురువారం జిల్లా అధనపు కలెక్టర్ వీరబ్రహ్మచారితో కలసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీట్ పరీక్ష ఆదివారం మద్యాహ్నం 2గంటల నుండి 5గంటల వరకు పరీక్ష జరుగనుందన్నారు. జిల్లా నుండి 513మంది పరీక్షకు హాజరవనున్నారని 3అబ్జర్వర్లతో పాటు 46మంది ఇన్విజిలెటర్లు అందుబాటులో ఉంటారన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పరీక్ష గదుల్లో బెంచిలు, కుర్చిలు, లైటింగ్, ఫ్యాన్‌లు సమకూర్చాలన్నారు. సిసికెమెరాల పనితీరు చూసుకోవాలని, గదులను శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యుత్ సరఫరా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమల్లో ఉంటుందని అభ్యర్తులు కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా బస్సు సౌకర్యం కల్పించాలని, ఆరోగ్యశాఖ సిబ్బంది సరిపడ ఔషదాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేశాక పరీక్ష కేంద్రం లోకి అనుమతించాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డిఎస్పి తిరుపతిరావు, ఆర్డివో కృష్ణవేణి, డిఈవో రవీందర్‌రెడ్డి, కాలేజి ప్రిన్సిపల్ జాక్విరన్, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, కేజిబివి ప్రిన్సిపల్ ముకేష్, మెడికల్, ఫైర్, ఎన్‌పిడిసిఎల్ అధికారులు ఉన్నారు.

## విద్యార్థిని అభినందించిన జిల్లా ఎస్పి

*మహబూబాబాద్ టౌన్,మే1,ప్రభాతవార్త:*



జిల్లా పోలీస్ కార్యాలయంలో డిసిఆర్‌బి విభాగంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఎన్.నరేష్ కుమార్తె అక్షర ఇటీవల విడుదలైన పది ఫలితాల్లో 581మార్కులు సాదించి జిల్లాలోనే 5వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి గురువారం ఆమెను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ పోలీస్ కుటుంబాల పిల్లలు విద్య, క్రీడలు, ఇతర రంగాల్లో రాణిస్తూ పోలీస్ విభాగానికి గౌరవం తీసుకొస్తున్నారన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాదించాలని విద్యార్థినిని అభినందించి ఆశీర్వదించారు. జిల్లా పోలీస్‌శాఖ తరుపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి సిబ్బంది ఉన్నారు.

# రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠినచర్యలు తప్పవు

**- ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద అప్రమత్తంగా ఉండాలి**

**- ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠినచర్యలు తప్పవని, అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పేర్కొన్నారు. గురువారం, జిల్లాలోని చిల్పూర్ మండలపరిధిలో, అలాగే రాజవరం గ్రామ పంచాయతీల్లో ఎంపీసీఎస్, ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతాన్ని, సంబంధిత కొనుగోళ్ల రిజిస్టర్లను తనిఖీ చేసి, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కేంద్రాల్లో కల్పించిన మౌలిక సదుపాయాలపై ఆరాతీశారు. అనంతరం రైతులతో మాట్లాడి ధాన్యానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తేమ శాతం రాగానే, కాంటాలు త్వరగా పూర్తిచేసి, వేగవంతంగా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ఎక్కువ రోజుల వరకు కేంద్రాల్లోనే నిల్వ చేయకూడదని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోళ్ల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, ఓపీఎంఎస్ లో వెంటవెంటనే వివరాలను నమోదు చేయాలని సూచించారు. అలాగే తూకంలో ఎటువంటి తేడాలు రాకుండా సరైన విధంగా నిర్వహించాలన్నారు. కేంద్రాల్లో గన్ని సంచులు, తాడిపత్రిలను అందుబాటులో ఉంచాలని, రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా అవసరమైన హమాలీలను సమకూర్చుకోవాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల వద్దనే ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలని, తేమ శాతం, మట్టి గడ్డలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. అనంతరం స్థానిక మండలంలోని మల్కాపూర్ గ్రామ పంచాయతీలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, పీహెచ్సీలో నిరుపేదలకు అందుతున్న వైద్య సేవలపై ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, ఓపీ రిజిస్టర్ లను, ఔషధాల నిల్వల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అలాగే వైద్య సిబ్బందితో మాట్లాడి, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజల వైద్య సేవల నిమిత్తం గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు వైద్యులు, నర్సులు ప్రతిరోజూ అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వేసవి దృష్ట్యా దవాఖానాలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. సాధారణ ప్రసవాలను మరింతగా పెంచాలని, ఆరోగ్య కేంద్రంలో, అలాగే పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలు వడదెబ్బకు గురికాకుండా విస్తృత అవగాహన కల్పించాలని, మండల పరిధిలోగల 8ఆరోగ్య ఉపకేంద్రాలను సందర్శించి, పర్యవేక్షించాలని, రిజిస్టర్ లను సరైన విధంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి మాధవీ లత, తహసీల్దార్ సరస్వతి, ఎంపిడిఓ శంకర్ నాయక్, ఎంపీఓ మధుసూదన్, ఎంఏఓ నజీరుద్దీన్, ఏపీఎం రమేష్, వైద్యాధికారి కుషాలి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాల్పుల విరమణ పై శాంతి మంత్రం

**సీఎం రేవంత్ రెడ్డి దగ్గరకు చేరిన పౌర హక్కుల సంఘాల నేతలు వినతి**

**ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి శాంతి చర్చలు జరపాలన్న... మంత్రి సీతక్క...**

**భద్రత బలగాలకు చిక్కని మావోయిస్టుల జాడ...**

**వడగాల్పులు,ఎండ వేడిమి కి ఉక్కిరిబిక్కిరి అవుతున్న భద్రత బలగాలు...**

*ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం) ప్రభాత వార్త.*



నిషేధిత మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా పచ్చని అడవులలో నేలరాలిన ఎండిన ఆకుల సాక్షిగా సుమారు పాతికవేల మంది బలగాల బూట్ల చప్పులతో కర్రెగుట్టల ప్రాంతం భయం గోల్పుతోంది. ఆపరేషన్ కగార్ తో కర్రెగుట్టలపై మువ్వన్నెల జెండా రేపు రేపు లాడించి మావోయిస్టుల ఇలాకాలో పట్టు సాధించామని ప్రకటించాయి. కేంద్ర ప్రభుత్వ కనుసన్నలలో కొనసాగుతున్నపరేషన్ కగార్...పై పౌర హక్కుల సంఘాలు,ప్రజా సంఘాల నుండి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఈ ఘటన రాజకీయంగా కూడా ప్రకంపనలురేగేలా కనబడుతోంది. తొమ్మిది రోజులుగా కర్రెగుటను జల్లెడ పట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టులు చిక్కలేదు. మావోయిస్టుల కొరకు భద్రత బలగాలు సాగిస్తున్న వేటపై పౌర హక్కుల సంఘాలు ముఖ్యమంత్రిని సైతం కలిశాయి. ములుగు జిల్లా, చతిస్గడ్ జిల్లా సరిహద్దుల్లో ఉన్న కర్రెగుట్ట కేంద్రంగా జరుగుతున్నాయుధ బలగాల కనుసన్నలలో సాగుతున్న నరమేధానికి అంకురార్పణ పలికిన తెలంగాణ పోలీసులు కాల్పుల విరమణ స్వచ్ఛందంగా పాటించేలా ఆదేశాలు చేయాలని పౌర హక్కుల సంఘాలు ముఖ్యమంత్రికి విన్నవించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే జరుగుతున్న వరుస ఎదురుకాల్పుల పరిణామాలపై తెలంగాణాలోని ప్రజాస్వామిక శక్తులు వరుసగా స్పందించాయి. ఇందులో భాగంగానే నక్సలైట్లతో శాంతి చర్చలు జరపాలని కోరుతూ పీస్ డైలాగ్ కమిటీ ఏర్పడింది. ఈ కమిటీ వివిధ పార్టీలతో, ముఖ్యులతో కలుస్తూ మద్ధతు కూడగట్టే ప్రయత్నం చేస్తోంది. ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలన్నా మంత్రి సీతక్క చేసిన ప్రకటనతో... ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే కాల్పుల విరమణ ప్రకటన చేయాలనే డిమాండ్ ప్రజా సంఘాల నుండి వినబడుతుంది. మంత్రి సీతక్క ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రస్తావించి, సమస్య తీవ్రతను వివరించి, కాల్పుల విరమణకి సంబంధించిన అవకాశాలు మెరుగుపరచాలని పౌర హక్కుల సంఘాల నేతలు కోరుతున్నారు. అలసిన భద్రతా బలగాలు...?25 వేల మందికి పైగా కర్రెగుట్టలను జల్లెడ పట్టిన భద్రతా బలగాలు ఎండ వేడిమి, వడగాల్పులకి నీరసించి పోయినట్టు తెలుస్తోంది. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉండాలి..మంత్రి సీతక్క..ఆపరేషన్ కగార్ ను తక్షణం నిలిపివేయాలని, ఆదివాసీల ప్రయోజనాల దృష్టిలో ఉంచుకుని ఆమె డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు. తెలంగాణ, చత్తీస్ ఘడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని ఆమె ఆకాంక్షించారు. మధ్య భారతంలోని ఆదివాసీ ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని, అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయని, ఆదివాసీ ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయన్నారు. అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలని, బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసి బిడ్డగా కోరుకుంటున్నట్లు సీతక్క ఒక ప్రకటనలో చెప్పారు.